VASANTH KUMAR
Director
Victoria Consultants
Overseas Educational Services
(Australia, Canada, U.K, U.S.A., New Zealand)
: 1-10-3, Ashok Nagar, Hyderabad-20. INDIA
: 91(40) 27628104, 27674007
: victoria.ashoknagar@gmail.com
: //www.victoriaoverseas.com
AAERI MEMBER QEAC No. E334

# ప్రజాప్రశ్న

తెలుగు దినపత్రిక

MAHESH KUMAR KOVURY CELL 9885824338
STOOP
TAILORS&TEXTILES
SUITING,SHIRTING&READYMADES
MEN'S WEAR&KID'S WEAR
18-3-4,
BESIDE OLD POLICE STATION,
CHATRINAKA

సంపుటి: 3 సంచిక: 333, పేజీలు - 08
మంగళవారం, మార్చి 19, 2024 వెల: 5 రూ/.
Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

## అధికార పార్టీకి ధరణి దడ

### - పార్లమెంటు ఎన్నికలపై ప్రభావం

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** పార్లమెంటు ఎన్నికల షెడ్యూల్ విడుదలైంది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో మే 13న ఎన్నికలు జరుగనున్నాయి. ఏప్రిల్ 18న నోటిఫికేషన్ విడుదల చేస్తారు. షెడ్యూల్ రావడంతో తెలంగాణలో మూడు ప్రధాన పార్టీలు దూకుడు పెంచాయి. కేంద్రంలో అధికారంలో ఉన్న భారతీయ జనతాపార్టీ ప్రస్తుతం ముందంజలో ఉంది. ప్రధాని నరేంద్రమోదీ ఇప్పటికే రెండుసార్లు తెలంగాణలో పర్యటించారు. సోమవారం జగిత్యాల జిల్లాలో ప్రచారం చేసారు. ఇక కాంగ్రెస్ కూడా అభ్యర్థుల ప్రకటనపై దృష్టి పెట్టింది. బీఆర్ఎస్ అభ్యర్థుల కోసం వెతుకుతోంది.

**వంద రోజుల పాలన..**

అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో అమలు చేస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం 6 గ్యారంటీలను ప్రకటించింది. వంద రోజుల పాలన పూర్తయినా గ్యారంటీలు అమలు కాలేదు. రైతు రుణమాఫీ కాలేదు. మహిళలకు రూ.2,500 అందడం లేదు, విద్యార్థులకు రుణ కార్డులు జారీ చేయలేదు. విద్యార్థినులకు స్కూటీలు ఇవ్వలేదు. పింఛన్లు పెంచలేదు. ఆరోగ్యశ్రీ పరిమితి పెంపు, ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ.500లకే సిలిండర్ అందిస్తున్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం ఇటీవలే ప్రారంభించారు. కానీ అది లోక్‌సభ ఎన్నికలు పూర్తయ్యే వరకు అమలు చేయడం సాధ్యం కాదు.

**ధరణి టెన్షన్..**

ఇక అధికార పార్టీకి ఇప్పుడు ధరణి టెన్షన్ పట్టుకుంది. అధికారంలోకి వస్తే ధరణి రద్దు చేసి భూమాత పోర్టల్ తెస్తామని కాంగ్రెస్ ప్రకటించింది. అధికారంలోకి వచ్చి

6లో



## ఏదీ దాచిపెట్టడానికి వీల్లేదు

### - ఎన్నికల బాండ్లపై ఎస్బీఐకి సుప్రీంకోర్టు ఆదేశం

- ఎన్నికల బాండ్లపై మరోసారి సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు
- ఎస్బీఐ డేటా అసంపూర్తిగా ఉందని తీవ్ర అసహనం
- మార్చి 21 సాయంత్రం వరకూ సమయమిచ్చిన ధర్మాసనం



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** ఎన్నికల బాండ్ల వివరాలపై సర్వోన్నత న్యాయస్థానం మరోసారి స్పష్టమైన ఆదేశాలు వెలువరించింది. రాజకీయ పార్టీలకు బాండ్ల రూపంలో ఇచ్చిన విరాళాలకు సంబంధించిన ఏదీ దాచిపెట్టడానికి లేదని, వాటిని కొనుగోలుచేసిన వ్యక్తులు, సంస్థల వివరాలను బహిర్గతం చేయాల్సిందేనని పునరుద్ఘాటించింది. ఎన్నికల బాండ్ల సీరియల్ నెంబర్ల సహా పూర్తి డేటాను స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్బీఐ) గురువారంలోగా వెల్లడించాలని ఈ మేరకు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ నేతృత్వంలోని ఐదుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం సోమవారం స్పష్టం చేసింది. ఎస్బీఐ అసంపూర్తి డేటాను వెల్లడించదని ఆరోపిస్తూ దాఖలైన పిటిషన్‌పై విచారణ చేపట్టిన ధర్మాసనం 'మీవద్ద ఉన్న ఎన్నికల బాండ్లకు సంబంధించిన మొత్తం సమాచారాన్ని బహిర్గతం చేయాలని మేము ఆదేశిస్తున్నాం' అని పేర్కొంది. ఎటువంటి సమాచారం

6లో

## ఢిల్లీ లిక్కర్ స్కాంలో కవితే కీలకం

### - అధికారిక ప్రకటన విడుదల చేసిన ఈడీ



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో ఎంఎల్సీ కవిత అరెస్టుపై దర్యాప్తు సంస్థ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ కీలక ప్రకటన విడుదల చేసింది. ఈ కేసులో దేశవ్యాప్తంగా ఇప్పటివరకు 245 ప్రాంతాల్లో సోదాలు నిర్వహించినట్టు పేర్కొంది. ఢిల్లీ, హైదరాబాద్ ,చెన్నై, ముంబైతో పాటు పలు ప్రాంతాలో సోదాలు నిర్వహించామని వెల్లడించింది. ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో ఇప్పటిఃవరకు 15 మందిని అరెస్ట్ చేశామని, మొత్తం రూ.128.79 కోట్లు సీజ్ చేశామని వెల్లడించింది. మనీశ్ సిసోడియా, సంజయ్ సింగ్, విజయ్ నాయర్‌తో పాటు పలువురు అరెస్ట్ అయిన వారిలో ఉన్నారని వివరించింది. ఈ నెల 23 వరకు కవితకు న్యాయస్థానం రిమాండ్ విధించిందని ఈడీ పేర్కొంది. ఢిల్లీ ప్రత్యేక కోర్టు కవితను ఏడు రోజుల కస్టడీకి అనుమతించిందని ఆ ప్రకటనలో స్పష్టం చేసింది. ఈ నెల 23వ తేదీ వరకు కవిత ఈడీ కస్టడీలో ఉంటుందని పేర్కొంది. కవిత ఇంట్లో ఈ నెల 15న సోదాలు

6లో

## బీఆర్ఎస్‌లోకి ఆర్ఎస్ ప్రవీణ్

- కండువా కప్పిన కేసీఆర్
- 80 మంది బీఎస్పీ నేతలు కూడా చేరిక



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణలో రాజకీయ సమీకరణాలు రోజు రోజుకూ మారిపోతున్నాయి. లోక్ సభ ఎన్నికలు దగ్గరపడుతున్నా కొద్దీ పార్టీలు వ్యూహాలకు పదును పెడుతున్నాయి. ఈ క్రమంలోనే చాలా మంది బీఆర్ఎస్ నేతలు అటు

6లో

## మార్చి 27 నుంచి జగన్ 'మేమంతా సిద్ధం'

### - మళ్లీ అదే సెంటిమెంట్ ఫాలో

- క్షేత్రస్థాయిలో ఎన్నికల ప్రచారానికి రెడీ అయిన వైఎస్ జగన్
- మార్చి 27 నుంచి బస్సు యాత్ర చేపట్టనున్న జగన్
- మేమంతా సిద్ధం పేరుతో జగన్ బస్సు యాత్ర



**అమరావతి (ప్రశ్న న్యూస్)** ఏపీ సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్ క్షేత్రస్థాయిలో ఎన్నికల ప్రచారాన్ని రెడీ అయ్యారు. ఇప్పటికే సిద్ధం సభలతో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న వైఎస్ఆర్‌సీపీ శ్రేణుల్లో ఓ ఉత్సాహం తీసుకువచ్చారు జగన్ . ఇక అభ్యర్థుల ఎంపిక సైతం పూర్తి కావటంతో.. పూర్తిగా ప్రచారం మీదే ఫోకస్ పెట్టారు. అందులో భాగంగా మార్చి 27 వ తేదీ నుంచి జగన్

6లో

## హోంశాఖ కార్యదర్శుల తొలగింపు

### - సార్వత్రిక ఎన్నికల వేళ ఈసీ సంచలన నిర్ణయం

6లో




## బీఆర్ఎస్ దోచుకుంటే కాంగ్రెస్ ఏటీఎంగా మార్చుకుంది

### - జగిత్యాల సభలో ప్రధాని మోదీ తీవ్ర విమర్శలు



**జగిత్యాల (ప్రశ్న న్యూస్)** పదేళ్ల పాలనలో తెలంగాణ ప్రజల భావోద్వేగాలతో బీఆర్ఎస్ ఆడుకుందని ప్రధాని మోదీ మండిపడ్డారు. సోమవారం జగిత్యాలలో జరిగిన బీజేపీ విజయ సంకల్ప సభలో ఆయన పాల్గొని ప్రసంగించారు. తొలుత తెలుగులో ప్రసంగం ప్రారంభించిన మోదీ బీజేపీ శ్రేణులు, కార్యకర్తలు, ప్రజల్లో ఉత్సాహం నింపారు. ఈ సభకు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి, సీనియర్ నేతలు బండి సంజయ్, ధర్మపురి అర్వింద్, ఇతర కీలక నేతలు హాజరయ్యారు. రాష్ట్రంలో బీజేపీకి మద్దతు పెరిగిందన్న మోదీ మే 13న తెలంగాణ ప్రజలు కొత్త చరిత్ర సృష్టించబోతున్నారని అన్నారు. 'దేశంలో మూడోసారి బీజేపీ ప్రభుత్వం

6లో

## ప్రజాగళం సభ ఎఫెక్ట్

- టీడీపీ అధినేత చంద్రబాబు కీలక నిర్ణయం
- ప్రజాగళం చుట్టూ ఏపీ రాజకీయాలు
- నేతలకు వివరించిన చంద్రబాబు



**అమరావతి (ప్రశ్న న్యూస్)** ప్రజాగళం సభ ఇప్పుడు ఏపీ రాజకీయమంతా దీని చుట్టూనే తిరుగుతోంది. సభ సూపర్ హిట్ అని ఎన్డీయే కూటమి, అందులోనూ మరీ ముఖ్యంగా టీడీపీ నేతలు చెప్తుంటే మైక్ సరిగా పెట్టుకోలేనివారు మాతో యుద్ధానికి ఏం సిద్ధమవుతారంటూ వైసీపీ నేతలు సెటైర్లు వేస్తున్నారు. ఇక సభలో పదేపదే మైక్‌లు మొరాయించడం, అందులోనూ ప్రధాని మోదీ మాట్లాడుతున్న సమయంలో నాలుగైదుసార్లు మైక్ నిలిచిపోవటం చర్చనీయాంశమైంది. ఒక దశలో కూటమి పార్టీలోని కార్యకర్తలకు కూడా ఇది నిరుత్సాహపరిచిందనే చెప్పొచ్చు. పదేళ్ల తర్వాత మోదీ, చంద్రబాబు, పవన్ కళ్యాణ్ ఒకే వేదికపైకి చేరటంతో ఈ ప్రజాగళం సభ ప్రతిష్ఠాత్మకంగా మారింది. అందుకు తగ్గట్లుగానే పార్టీలు కూడా భారీగా జనసమీకరణ చేశాయి. సుమారు 300 ఎకరాల్లో ప్రజాగళం సభ కోసం ఏర్పాట్లు చేశారు. భారీగా తరలివచ్చిన కార్యకర్తలు ప్రధాని మోదీ ఏం మాట్లాడతారనే దానిపై ఆసక్తి ప్రదర్శించారు. ఈ దశలో మైక్ మొరాయించడం వారిని నిరుత్సాహపరిచింది. అయితే ప్రజాగళం సభ నేపథ్యంలో టీడీపీ అధినేత చంద్రబాబు కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది. సోమవారం పలువురు టీడీపీ నేతలు చంద్రబాబుతో ఆయన నివాసంలో భేటీ అయ్యారు. ఆదివారం జరిగిన ప్రజాగళం సభ మీద చంద్రబాబు వారితో చర్చించారు. సభ విజయవంతమైన నేపథ్యంలో ప్రజాగళం పేరుతో రాష్ట్రవ్యాప్తంగా మరిన్ని సభలు నిర్వహించాలని చంద్రబాబు నిర్ణయించారు. ఇదే విషయాన్ని పార్టీ నేతలకు సైతం తెలియజేసినట్లు సమాచారం. ఎన్నికల

6లో

## చల్లబడిన నగరం, పలుచోట్ల వర్షం



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** ఎండ తీవ్రత, ఉక్కపోతతో సతమతమవుతున్న హైదరాబాద్ నగరవాసులకు సోమవారం సాయంత్రం కురిసిన వర్షం భారీ ఉపశమనం కలిగించింది. మధ్యాహ్నం వరకు ఎండలు మండిపోగా సాయంత్రం ఒక్కసారిగా వాతావరణం మారిపోయింది. హైదరాబాద్ వ్యాప్తంగా మేఘావృతమైంది. నగరంలోని పలు ప్రాంతాల్లో వర్షం కురవడంతో సిటీ అంతా చల్లబడిపోయింది. హైదరాబాద్ నగరంలోని మియాపూర్, చందానగర్, కూకట్‌పల్లి, తదితర ప్రాంతాల్లో మోస్తరు వర్షం కురిసింది. వేసవి ప్రారంభంలోనే మండే ఎండలతో

6లో

## తమిళిసై రాజీనామా

- రాష్ట్రపతి రాజీనామా లేఖను పంపిన తమిళిసై
- చెన్నై సెంట్రల్ నియోజకవర్గం నుంచి బీజేపీ ఎంపీగా పోటీ.?



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ గవర్నర్ తమిళిసై సౌందర రాజన్ తన పదవికి రాజీనామా చేశారు. రాజీనామా లేఖను రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు పంపించారు. పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్ పదవికి సైతం ఆమె రాజీనామా చేశారు. పార్లమెంట్ ఎన్నికల్లో బరిలోకి దిగేందుకు ఆమె ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది.

6లో

## మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్లను సన్మానించిన మంథని ఎంపీపీ



**మంథని** మంథని మున్సిపల్ చైర్మన్ గా నూతనంగా ఎన్నికైన పెంద్రు రమా సురేష్ రెడ్డి ని వైస్ చైర్మన్ శ్రీపతి బాణయ్య ను మంథని ఎంపీపీ కొండ శంకర్ సోమవారం శాలువాతో ఘనంగా సత్కరించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెడ్డి వర్గానికి బీసీ వర్గానికి తగిన న్యాయం జరిగిందని ధర్మం నెగ్గిందనడానికి ఇదే నిదర్శనం అన్నారు. చైర్మన్ వైస్ చైర్మన్ ల ఎన్నికకు సహకరించిన రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబుకు కౌన్సిలర్లకు స్థానిక నాయకులకు ప్రజాప్రతినిధులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## పదవ తరగతి పరీక్షల కేంద్రాన్ని పరిశీలించిన స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రమేష్



**మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్)** పదవ తరగతి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రమేష్ అన్నారు.సోమవారం కౌడిపల్లి మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన పదో తరగతి పరీక్షా కేంద్రాలను అదనపు కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసి పరీక్ష జరుగుతున్న సరళిని ఆయన పరిశీలించారు. పరీక్ష కేంద్రంలో కనీస మౌళిక సదుపాయాల కల్పన గురించి అడిగి తెలుసుకున్నారు. వైద్య శిబిరాన్ని పరిశీలించి, వేసవి దృష్ట్యా ఓఆర్ఎస్ ప్యాకెట్లు, అత్యవసర మందులు అందుబాటులో ఉంచాలన్నారు. సిట్టింగ్ స్క్వాడ్, ఫ్లయింగ్ స్క్వాడ్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. పరీక్షా కేంద్రాల్లో సెల్ ఫోన్ తో లోనికి ఎవ్వరిని అనుమతించవద్దని, డిఇఓ, చీఫ్ సూపరింటెండెంట్ ల నుండి పరీక్షా విధుల్లో ఉన్న అందరిని, వైద్య శిబిర వైద్య సిబ్బందితో సహా ప్రతి ఒక్కరినీ తనిఖీలుచేసిఅనుమతించాలన్నారు. ప్రహరి గోడ సరిగా లేనిచోట భద్రతా సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎలాంటి లోటుపాట్లకు తావు లేకుండా పరీక్షలు సజావుగా జరిగేలా చూడాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అన్నారు.అదనపు కలెక్టర్ వెంట తాసిల్దార్ ఆంజనేయులు చీఫ్ సూపరింటెండెంట్ తదితరులు ఉన్నారు.

## వికలాంగుల సమస్యలు పరిష్కరించాలి



**మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్)** వికలాంగుల సమస్యలు పరిష్కరించాలని ఈరోజు మెదక్ కలెక్టరేట్ కార్యాలయంలో అదనపు జాయింట్ కలెక్టర్ రమేష్ బాబుకు వినతి పత్రం అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఎన్ పి ఆర్ డి మెదక్ జిల్లా ఉపాధ్యక్షులు గౌతమ్ మాట్లాడుతూ... మెదక్ జిల్లాలోని గ్రామాల్లో ఉన్నటువంటి వికలాంగులు అనేక సమస్యలతో బాధపడుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. ప్రతి కుటుంబానికి రేషన్ కార్డు ఇవ్వాలని, అలాగే అర్హులైన ప్రతి వికలాంగులకు గృహలక్ష్మి పథకం కింద ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు కట్టివ్వాలన్నారు. వికలాంగులకు 6000 పెన్షన్ పెంచాలన్నారు. నామినేటెడ్ పోస్టుల్లో రిజర్వేషన్ చేయాలన్నారు. పర్సెంటేజ్ ఉన్న ప్రతి వికలాంగుడికి ఛార్జింగ్ బండ్లు ఇవ్వాలన్నారు. ప్రతి గ్రామంలో డి ఆర్ డి ఏ ద్వారా వికలాంగులకు ప్రత్యేక గ్రూపులు ఏర్పాటు చేసి రుణాలు ఇవ్వాలి. మండల జిల్లా వికలాంగులపై సమైక్య సమావేశాలు జరపి గ్రామీణ ఉపాధి హామీ పథకంలో ప్రతి ఒక్కరికి జాబ్ కార్డు ఇచ్చి పని కల్పించాలన్నారు. దరఖాస్తు చేసుకున్న వికలాంగులందరికీ సహాయ పరికరాలు వెంటనే పంపిణీ చేయాలి. మహిళా వికలాంగులు స్వయం ఉపాధి కోసం శిక్షణ ఏర్పాటు చేయాలి. 2016 వికలాంగుల హక్కుల పరిరక్షణ చట్టం అమలు చేయాలి. జిల్లా కేంద్రంలో మానసిక వికలాంగుల కోసం ప్రత్యేక కేంద్రాలు ఏర్పాటు చేయాలి. వికలాంగులకు వికలాంగ బంధు ప్రకటన ప్రకటించాలి. వికలాంగుల కుటుంబాలకు 200 యూనిట్ల వరకు ఉచిత. ఇవ్వాలి. నామినేటెడ్ పదవుల్లో వికలాంగుల రిజర్వేషన్ కల్పించే ప్రత్యేక చట్టం చేయాలన్నారు. వికలాంగుల సమస్యలపై ప్రభుత్వం స్పందించి వెంటనే వికలాంగుల సమస్యలు పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ పి ఆర్ డి జిల్లా నాయకులు దుర్గ, తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి నేరుగా ప్రజావాణి కార్యక్రమానికి వచ్చి చెప్పుకోవాలి

**- అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు రమేష్,**

**- ప్రజావాణి కార్యక్రమానికి 73 అర్జీలు**



**మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్)** సోమవారం ప్రజావాణి కార్యక్రమం ద్వారా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా అదనపు కలెక్టర్ రమేష్ వివిధ సమస్యలపై ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు రమేష్ మాట్లాడుతూ ప్రతి సోమవారం ప్రజల సమస్యలను తెలుసుకొని పరిష్కరించడానికి ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తున్నామని ప్రజలు తమ సమస్యల పరిష్కారానికి నేరుగా కలెక్టర్ కార్యాలయానికి వచ్చి చెప్పుకోవాలి కానీ ఇతరుల మీద ఆధారపడరాదని సూచించారు.ధరణి భూ సమస్యల గురించి 33,పెన్షన్ కోసం 4 ,ఉఫాధి, 3ఇతర సమస్యల గురించి 33 మంది నుంచి ఆర్జిలు స్వీకరించమని, తెలిపారు.వివిధ సమస్యలపై ప్రజలు పెట్టుకున్న అర్జీలను వాటి పరిష్కారానికి సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డిఆర్ఓ పద్మాశ్రీ ,వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గోన్నారు.

## ఉత్తరాంధ్రను ఊపేస్తున్న రాజకీయ సమీకరణాలు

**- కీలక నియోజకవర్గాలపైనే అందరి చూపు**







**అమరావతి (ప్రశ్న న్యూస్)** ఎన్నికల షెడ్యూలు విడుదలవ్వక ముందే అభ్యర్థులను ప్రకటించి ప్రత్యర్థులకు తెలుగుదేశం పార్టీ సవాల్ విసరగా షెడ్యూల్ విడుదలకు గంట ముందు రాష్ట్రంలోని అభ్యర్థులందరిని ఒకేసారి ప్రకటించి సీఎం జగన్ దీటుగా జవాబిచ్చారు. ఈసారి ఎన్నికల్లో ఉత్తరాంధ్ర ఫలితాలు ప్రత్యేకంగా నిలవనున్నాయి. ముఖ్యమంత్రి జగన్ ఉత్తరాంధ్రను రాజధానిగా ప్రకటించడమేగాక, గెలిస్తే ఏకంగా విశాఖలోనే ప్రమాణం చేస్తానని హామీ ఇచ్చారు. అటు తెలుగుదేశం పార్టీ సైతం జగన్ మోసం చేస్తున్నారంటూ ఎక్కడికక్కడ ఎండగట్టే ప్రయత్నం చేస్తోంది. ఇరుపార్టీల మధ్య సవాళ్లు, ప్రతిసవాళ్లు ఎలా ఉన్నా...ఉత్తరాంధ్రలో కొన్ని నియోజకవర్గాల్లో పోరు మాత్రం రాష్ట్రవ్యాప్తంగా ఆసక్తి రేకెత్తిస్తోంది..

**- సిక్కోళం సిత్రాలు**

గత ఎన్నికల్లో ఉత్తరాంధ్రలో పోరు రాయలసీమను తలపించాయి. సవాళ్లు, ప్రతిసవాళ్లు అరెస్టులు, ఆందోళనలతో ఉత్తరాంధ్ర ఉడికెత్తిపోయింది. ఇప్పుడు మరోసారి అదే అభ్యర్థులు ప్రత్యర్థులుగా తలపడుతుండటంతో మరింత ఆసక్తి రేకెత్తుతోంది. ముఖ్యంగా శ్రీకాకుళం జిల్లాలో ఎన్నికల పోరు అంటే అందరూ ఆసక్తిగా ఎదురుచూస్తోంది టెక్కలి నియోజకవర్గమే. ఎందుకంటే ఇక్కడి నుంచి తెలుగుదేశం రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు పోటీ చేస్తుండగా ఆయనపై మరోసారి దువ్వాడ శ్రీనివాస్ పోటీపడుతున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా వీరిరువురి మధ్య జరిగిన సవాళ్లు, ప్రతిసవాళ్లు ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ ఏకంగా అచ్చెన్నాయుడు స్వగ్రామంలోకి వెళ్లడం చర్చనీయాంశంగా మారింది. ఇప్పుడు మరోసారి వీరువురి ఎమ్మెల్యే అభ్యర్థులుగా పోటీపడుతుండటంతో తీవ్ర ఆసక్తి కలుగుతోంది. ఆమదాలవలసలోనూ ఆసక్తికరపోటీ నెలకొంది. మరోసారి బావబావమరిది పోటీపడుతున్నారు. సభాపతి తమ్మినేని సీతారాం పై ఆయన మేనల్లుడు, బావమరిది అయిన కూన రవికుమార్ కాలు దువ్వుతున్నారు. తమ్మినేని వారసుడిగానే రాజకీయ అరంగ్రేటం చేసిన కూన రవికుమార్ ఏకంగా ఆయనపైనే పోటీ చేసి గెలుపొందారు. గత ఎన్నికల్లో బావ చేతిలో ఓటమి చవిచూసినప్పటికీ మరోసారి పోటీకి సిద్ధమయ్యారు.శారు. సొంత బావబావమరిది అయినప్పటికీ వీరి మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమనేంతగా విభేదాలు పొడచూపాయి. కావున వీరివురి మధ్య పోటీ సైతం ఆసక్తి రేకెత్తిస్తోంది.

శ్రీకాకుళం పేరు చెబితే గుర్తుకు వచ్చే మరో కీలక నేతలు ధర్మాన సోదరులు. తెలుగుదేశం ఆవిర్భావం నుంచి శ్రీకాకుళం ఆ పార్టీకి కంచుకోటగా ఉంది. వరుసగా ఐదుసార్లు ఆ పార్టీ అభ్యర్థులే గెలుపొందగా 2004లో తొలిసారి ధర్మాన ప్రసాదరావు ఆ విజయపరంపరకు బ్రేకులు వేశారు. తొలిసారి అక్కడి నుంచి గెలుపొందిన ఆయన 2009లోనూ విజయం సాధించారు. అయితే ఆయన హ్యాట్రిక్ విజయాలకు మళ్లీ తెలుగుదేశం బ్రేకులు వేయగా గత ఎన్నికల్లో తిరిగి ధర్మాన గెలుపొందారు. మళ్లీ నాల్గోసారి శ్రీకాకుళం నుంచే ఆయన బరిలో నిలవగా ఎన్డీఏ కూటమి ఇంకా అభ్యర్థిని ప్రకటించలేదు. ఆయన సోదరుడు మాజీమంత్రి ధర్మాన కృష్ణదాసు సైతం నరసన్నపేట నుంచి మళ్లీ బరిలో



దిగుతుండగా ఆయనపై బగ్గ రమణమూర్తిని తెలుగుదేశం పార్టీ నిలబెట్టింది.

**- రాజుల కోటలో పాగా ఎవరిది.?**

విజయనగరం పేరు ఎత్తగానే రాజులు, రాజ్యాలే గుర్తుకువస్తాయి. ఒకప్పుడంటే రాచరిక వ్యవస్థ ఉంది కానీ ఇప్పుడు ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రతి ఐదేళ్లకు ప్రజలు ఎన్నుకోబడిన వారే ప్రభువులు. దీన్ని గౌరవిస్తూ విజయనగరం రాజులు సైతం ఎన్నికల్లో పోటీ చేసే అధికారపీఠం అధిరోహించారు. విజయనగరంలో రాజకుటుంబం నుంచి నాల్గవతరం వారసురాలు అదితి విజయలక్ష్మీ గజపతిరాజు తెలుగుదేశం నుంచి పోటీలో ఉండగా వైసీపీ మరోసారి సిట్టింగ్ ఎమ్మెల్యే కోలగట్ల వీరభద్రస్వామికి అవకాశం కల్పించింది. గత ఎన్నికల్లో ఆయన చేతిలోనే ఓటమి పాలైన అదితి ఈసారైనా గెలుస్తారో లేదోనని జిల్లావాసులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. మరో రాజరిక కుటుంబం బొబ్బిలిగడ్డపై బేబీనాయన తెలుగుదేశం నుంచి పోటీ చేస్తుండగా ఆయనపై చిన అప్పలనాయుడిని వైసీపీ బరిలోకి దింపింది. ఈసారి యుద్ధంలోనైనా బేబీనాయన విజయం సాధిస్తారో లేదో చూడాల్సిందే. ఇక విజయనగరం జిల్లాలోనే కాదు రాష్ట్రవ్యాప్తంగా అందరూ ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఫలితం చీపురుపల్లిదే. ఎందుకంటే ఇక్కడి నుంచి సీనియర్ నాయకుడు మంత్రి బొత్స సత్యనారాయణ పోటీ చేస్తుండగా ఆయనకు సమఉజ్జిని తెలుగుదేశం పార్టీ సిద్ధం చేసిపెట్టింది. మాజీమంత్రి గంటా శ్రీనివాసరావును ఈసారి బొత్సపై బరిలో దింపేందుకు తెలుగుదేశం తీవ్రంగా ప్రయత్నిస్తోంది. ఇప్పటి వరకు గంటా నుంచి ఎలాంటి సానుకూల సంకేతాలు లేకపోయినప్పటికీ ఆయన్నే బరిలో దింపే అవకాశం ఉంది. ఇప్పటికే చంద్రబాబు రెండుసార్లు స్వయంగా గంటా శ్రీనివాసరావుకు సూచించారు. పోటీచేసిన ప్రతిసారీ గెలుపొందడం గంటాకు వెన్నతో పెట్టిన విద్య. కాబట్టే ఈసారి చీపురుపల్లి ఫలితం అత్యంత ఆసక్తికరంగా మారనుంది. గజపతినగరం నుంచి బొత్స సోదరుడు అప్పలనర్సయ్య సైతం వైసీపీ తరపున పోటీ చేస్తుండగా ఆయనపై కొండపల్లి శ్రీనివాస్ బరిలో దిగారు. ఇకఈసారి నెల్లిమర్ల నియోజకవర్గంపైనా సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఇక్కడి నుంచి విద్యాసంస్థల అధినేత లోకం మాధవి జనసేన తరపున బరిలో దిగడమేగాక తొలి జాబితాలోనే సీటు దక్కించుకుంది. ఆర్థికంగానూ బలంగా ఉండటంతో గత ఎన్నికల్లో రాజకీయ కురువృద్ధుడు పతివాడ నారాయణస్వామి నాయుడుపై గెలుపొందిన బడుకొండ అప్పలనాయుడికే వైసీపీ సీటు ఇచ్చింది.

**- వైజాగ్‌లో మెజార్టీ వాటా ఎవరిదో**

తెలుగుదేశం పార్టీ కంచుకోట ఉక్కునగరంపై మరోసారి పట్టునిలుపుకునేందుకు శతవిధాల ప్రయత్నిస్తోంది. గత ఎన్నికల్లో ఆ పార్టీ ఘోరంగా విఫలమైనా విశాఖలోని నాలుగు సీట్లు కైవసం చేసుకుని సత్తా చాటింది. వైజాగ్ ఈస్ట్‌లో వరుసగా విజయాలతో దూసుకుపోతున్న రామకృష్ణబాబుపై ఈసారి వైసీపీ బలమైన అభ్యర్థిని నిలబెట్టింది. సిట్టింగ్ ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ ను బరిలో నిలిపింది. విశాఖ దక్షిణం నుంచి తెలుగుదేశం నుంచి గెలుపొందిన వాసుపల్లి గణేశ్ వైసీపీలో చేరగా వైసీపీ నుంచి జనసేనలో చేరిన ఎమ్మెల్సీ వంశీకృష్ణయాదవ్‌ను కూటమి అభ్యర్థిగా నిలిపారు. వీరిరువురిలో ఎవరు గెలుస్తారా అన్నది ఆసక్తికరంగా మారింది. ఇక గాజువాకలో చివరి నిమిషంలో సీటు సాధించిన మంత్రి గుడివాడ అమర్నాథ్‌పై తెలుగుదేశం అభ్యర్థి పల్లా శ్రీనివాసు పోటీ చేయనున్నారు. పాయకరావుపేటలో తెలుగుదేశం ఫైర్‌బ్రాండ్ వంగలపూడి అనిత బరిలో దిగుతుండగా ఆమెపై కంబాల జోగులును వైసీపీ నిలబెట్టింది.

ఇక రాష్ట్రవ్యాప్తంగా అందరూ ఆసక్తిగా ఎదురుచూసే మరో నియోజకవర్గమే నర్సీపట్నం. ఇక్కడి నుంచి సీనియర్ నేత మాజీమంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు బరిలో దిగుతుండగా ఆయనపై సిట్టింగ్ ఎమ్మెల్యే ఉమాశంకర గణేశ్ మరోసారి పోటీలో నిలిచారు.

## పార్లమెంట్ ఎన్నికల సజావుగా నిర్వహణకు ప్రతి ఒక్కరు సహకరించాలి

**- జిల్లా ఎన్నికల అధికారి/ కలెక్టర్ రాహుల్ రాజ్**





**మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్)** ఎన్నికల కోడ్ ఉల్లంఘన ఫిర్యాదుల కోసం 24 గంటలు 1950 టోల్ ఫ్రీ నెంబర్ ,ఏప్రిల్ 15 వరకు ఓటు హక్కు నమోదుపై విస్తృత ప్రచారం కల్పించాలిసి విజిల్ యాప్ ద్వారా ఎన్నికల కోడ్ ఉల్లంఘనలపై ఫిర్యాదు చేయవచ్చుసాధారణ లోకసభ ఎన్నికల నేపథ్యంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్భారత ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల ప్రకారం సాధారణ పార్లమెంట్ ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని మెదక్ పార్లమెంట్జిల్లా ఎన్నికల అధికారి/జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ కోరారు .సోమవారం జిల్లా కలెక్టరేట్ విడియో కాన్ఫరెన్స్ హాల్ లో రిటర్నింగ్ అధికారి/జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ జిల్లా ఎస్పీ బాలస్వామి తో కలిసి జిల్లాలో ఎన్నికల నిర్వహణపై ప్రెస్ మీట్ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, భారత ఎన్నికల కమిషన్ పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు సంబంధించి షెడ్యూల్ విడుదల చేసిందని, ఎన్నికలకు సంబంధించి నోటిఫికేషన్ ఏప్రిల్ 18న వస్తుందని, ఏప్రిల్ 18 నుంచి ఏప్రిల్ 25 తేదీ వరకు నామినేషన్ల స్వీకరణ, ఏప్రిల్ 26 న నామినేషన్ల స్క్రూటినీ, ఏప్రిల్ 29 వరకు నామినేషన్ల ఉపసంహరణ గడువు ఉంటుందని, మే 13న పోలింగ్, జూన్ 4 న కౌంటింగ్ నిర్వహణ జరుగుతుందని అన్నారు.మెదక్ పార్లమెంట్ పరిధిలోని సిద్దిపేట,మెదక్ ,నర్సాపూర్,సంగారెడ్డి, పటాన్చెరువు, దుబ్బాక, గజ్వేల్7 అసంబ్లీ సెగ్మెంట్స్‌లలో ఓటరు జాబితా సవరణ తుది ఓటరు జాబితా ప్రకారం 18 లక్షల 12 వేల 858 మంది ఓటర్లు, ఉన్నారని, అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటర్ జాబితాలో తమ పేరు సరి చూసుకోవాలని, జాబితాలో పేరు లేని వారు ఏప్రిల్ 15 వరకు ఓటరుగా నమోదు చేసుకునేందుకు అవకాశం ఉందని తెలిపారు. ఎన్నికల నిర్వహణకు అవసరమైన మేర పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామని, ఓటర్ కు రెండు కిలోమీటర్ల రేడియస్ లో పోలింగ్ కేంద్రాలు ఉండేలా చర్యలు తీసుకున్నామని, అవసరమైన మేర బ్యాలెట్, కంట్రోల్ యూనిట్లు, వివి ప్యాట్లు అందుబాటులో ఉన్నాయని అన్నారు. ఈవీఎంల ఫస్ట్ లెవెల్ చెకింగ్ పూర్తయిందని, పోలింగ్ సిబ్బంది మొదటి రెండవ, తుది, రాండమైజేషన్ పార్లమెంట్ పరిధిలో ఉన్న మొత్తం ఎన్నికల సిబ్బంది తీసుకొని చేయడం జరుగుతుందన్నారు.ఎన్నికల కమిషన్ సాధారణ ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన నాటి నుండి జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళి వర్తిస్తుందని అన్నారు. మతం, కులం, ప్రాంతంపై విద్వేషాలు పెంచే విధంగా వ్యాఖ్యలు చేయడం నిషేధమని, ఓటర్లను ప్రలోభాలకు గురి చేయడం, బెదిరింపులకు పాల్పడటం, తప్పుడు ప్రచారాలు చేయడంపై చట్టప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. రాజకీయ పార్టీలకు, నాయకులకు సమావేశాలు నిర్వహించు కునేందుకు సింగిల్ విండో సిస్టం ద్వారా అనుమతులు అందిస్తామని, ముందు ఎవరు దరఖాస్తు చేసుకుంటే వారికి అనుమతి ఉంటుందని, రాత్రి 10 గంటల నుంచి ఉదయం 6 గంటల వరకు లౌడ్ స్పీకర్లు వినియోగించడానికి వీలులేదని అన్నారు. రాజకీయ సమావేశాలు ఆలయాలు, మసీదులు, చర్చిలు, ప్రార్థన స్థలాలల్లో, పోలింగ్ కేంద్రాలకు 100 మీటర్ల పరిధిలో నిర్వహించరాదని కలెక్టర్ తెలిపారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనపై వచ్చే ఫిర్యాదులను పరిష్కరించేందుకు జిల్లాలో ఎం.సి.సి., సర్వేలెన్స్ బృందాలను, ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందాలను, వీడియో సర్వేలెన్సు బృందాలను, ఎం.సీ.ఎం.సీ కమిటీ, ఇతర కమిటీలను ఏర్పాటు చేశామని అన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళిపై ఫిర్యాదులను ప్రజలు 1950 టోల్ ఫ్రీ,నెంబర్ , ద్వారా, సి-విజల్ యాప్ ద్వారా చేయవచ్చని అన్నారు. జిల్లా కలెక్టరేట్లో ఫిర్యాదుల స్వీకరించేందుకు 24 గంటల కాల్ సెంటర్ ఏర్పాటు చేశామని, సి -విజల్ యాప్ లో లైవ్ వీడియో అప్ లోడ్ చేసిన 100 నిమిషాల గడువులోపు అధికారులు క్షేత్రస్థాయిలో చేరుకొని ఫిర్యాదు పై చర్యలు తీసుకుంటారని అన్నారు. రాజకీయ పార్టీలకు సంబంధించిన వాల్ రైటింగ్, ఫ్లెక్సీలు, హోర్డింగులు, ఫోటోలను ప్రభుత్వ కార్యాలయాల్లో 24 గంటల వ్యవధిలో, బస్ స్టాండ్, రైల్వే స్టేషన్ పెట్రోల్ బంక్ మొదలైన పబ్లిక్ ప్లేస్ లలో 48 గంటల వ్యవధిలో, అనుమతి లేని ప్రైవేట్ స్థలాలలో 72 గంటల వ్యవధిలో పూర్తి స్థాయిలో తొలగిస్తామని కలెక్టర్ తెలిపారు.జిల్లాలో కరపత్రాలు, ఫ్లెక్సీలు, బ్యానర్లు ముద్రించే సమయంలో ప్రింటింగ్ ప్రెస్ ఫోన్ నెంబర్, అదేవిధంగా ఎవరు ప్రింట్ చేయమన్నారు వారి ఫోన్ నెంబర్ తప్పనిసరిగా పేర్కొనాలని , ఈ అంశాన్ని అన్ని ప్రింటింగ్ ప్రెస్ యజమానులతో సమావేశం నిర్వహించి వివరించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు.ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఉల్లంగిస్తే ప్రజా ప్రాతినిధ్య చట్టం 1951 ప్రకారం చర్యలు తీసుకునే అవకాశం ఉంటుందని, వీటిని పరిగణలోకి తీసుకొని సజావుగా ఎన్నికల నిర్వహణకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు.

**ఎస్పీ బాలస్వామి మాట్లాడుతూ**

భారత ఎన్నికల కమిషన్ ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం తెలంగాణలో నాలుగో విడతలో పోలింగ్ జరుగుతుందని తెలిపారు. అక్రమ నగదు, లిక్కర్ సరఫరా జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. జిల్లాలో అవసరమైన మేర చెక్ పోస్టులు ఏర్పాటు చేశామని, 24 గంటలపాటు గట్టి నిఘా ఉంచామని తెలిపారు. ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ఎన్నికల దృష్ట్యా ప్రజలు ఆధారాలు లేకుండా 50 వేలకు మించి నగదు తో ప్రయాణించవద్దని, ప్రతిరోజు తనిఖీలలో జప్తు చేసిన సొమ్మును జిల్లా లో ఏర్పాటు చేసే గ్రీవెన్స్ కమిటీకి అప్పగిస్తామని, ఆధారాలు సమర్పించి గ్రీవెన్స్ కమిటీ నగదు విడుదల చేస్తుందని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు,ఇతర అధికారులు, పాత్రికేయులుతదితరులు పాల్గొన్నారు.

## జిల్లా సరిహద్దుల్లో బందోబస్తు కఠినతరం చేయాలి

### : అదనపు కలెక్టర్ మధు సూదన్ నాయక్



పాలేరు(ప్రశ్న న్యూస్) రాబోయే పార్లమెంటు ఎన్నికలు సజావుగా జరిగేందుకు అధికారులు జిల్లా సరిహద్దుల్లో పటిష్టమైన బందోబస్తు,చెక్ పోస్ట్ ఏర్పాటు చేసి ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలని జిల్లా అదనపు కలెక్టర్ మధు సూధన్ నాయక్ అధికారులను ఆదేశించారు.ఖమ్మం



జిల్లా సరిహద్దు గ్రామమైన తిరుమలాయపాలెం మండలంలోని సుబ్లేడు అడ్డ రోడ్ వద్ద ఏర్పాటు చేసిన చెక్ పోస్టును సోమవారం ఆయన సందర్శించారు.ఈ సందర్భంగా మధు సూదన్ నాయక్ మాట్లాడుతూ రహదారి మీదుగా వెళ్లే వాహనాలను తనిఖీ చేసి అక్రమ మద్యం,నగదును రవాణా చేస్తే సీజ్ చేయాలని తెలిపారు.పరిమితికి మించి నగదు లభిస్తే కచ్చితంగా సంబంధిత వివరాలు,రశీదులతో పాటుగా డ్రైవింగ్ లైసెన్స్,వాహన పర్మిట్ ను పరిశీలించాలన్నారు.అనుమానాస్పద వాహనాలను తక్షణమే సీజ్ చేయాలని సూచించారు.అనంతరం సుబ్లేడు,బీరోలు, హస్నాబాధ్, పిండిప్రోలు పోలింగ్ కేంద్రాలు సందర్శించి తగిన సూచనలు చేశారు.ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున ప్రతి ఒక్కరూ నిబంధనలకు అనుకూలంగా నడుచుకోవాలని లేనియెడల ఎంతటివారైనా ఉపేక్షించేది లేదని ఆయన వివరించారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ పివి రామకృష్ణ, సూపర్ వైజర్ లు అజ్మీరా లక్ష్మణ్, వీరయ్య, బిఎల్ఓ లు పగడాల రాజ్ కుమార్,ఉష,నాగేశ్వరావు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రజలకు అలర్ట్

### – 'ప్రజావాణి'కి కొన్ని రోజులు బ్రేక్




**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరిన తరువాత తీసుకున్న నిర్ణయాలలో ప్రజావాణి కార్యక్రమం ఒకటి. రాష్ట్ర వ్యాప్తంగా ప్రజల సమస్యల పరిష్కారం కోసం హైదరాబాద్ లోని ప్రజాభవన్ లో ప్రజావాణి కార్యక్రమానికి డిసెంబర్ లోనే శ్రీకారం చుట్టారు. అయితే ప్రజావాణి కార్యక్రమాన్ని కొన్ని రోజులపాటు నిలిపివేశారు. దేశ వ్యాప్తంగా ఎన్నికల కోడ్ కారణంగా ప్రజావాణి కార్యక్రమాన్ని తాత్కాలికంగా నిలిపివేసినట్లు అధికారులు వెల్లడించారు.

**- ఎన్నికల ఫలితాల తరువాతే ప్రజావాణి**

మే 13న రాష్ట్రంలో లోక్‌సభ స్థానాలతో పాటు సికింద్రాబాద్ కంటోన్మెంట్ అసెంబ్లీ స్థానానికి ఉప ఎన్నికలు జరగనున్నాయి. జూన్ 4న ఓట్లు లెక్కించి, ఫలితాలు ప్రకటించనున్నారు. ఈసీ ఎన్నికల షెడ్యూల్ ప్రకారం జూన్ 6న ఎన్నికల ప్రక్రియ అధికారికంగా ముగుస్తుంది. దాంతో జూన్ 7 నుంచి తిరిగి ప్రజావాణి కార్యక్రమం యథాతథంగా కొనసాగించనున్నట్లు నోడల్ అధికారి వెల్లడించారు. తమ సమస్యలు చెప్పుకునేందుకు ప్రజావాణి కార్యక్రమానికి ప్రజలు పెద్ద ఎత్తున తరలి వచ్చేవారు. ఈ కార్యక్రమంలో ఎక్కువగా భూముల సంబంధిత సమ్యలు, ధరణి, ఆరోగ్యం,నిరుద్యోగం అంశాలపైనే ప్రజలు ప్రభుత్వానికి ఎక్కువ వినతిపత్రాలు ఇచ్చినట్లు అధికారులు తెలిపారు. వారానికి రెండు రోజులు రాష్ట్ర ప్రభుత్వం ఈ ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తోంది. మంగళవారం, శుక్రవారాల్లో కచ్చితంగా ప్రజావాణి నిర్వహించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గతంలోనే నిర్ణయించారు. ఆ రెండు రోజుల్లో జ్యోతిరావ్ పూలే ప్రజాభవన్‌కు ప్రజలు పెద్దసంఖ్యలో తరలివచ్చి తమ సమస్యలు చెప్పుకునేవారు.

# తమపై తప్పుడు ఆరోపణలు చేయడం సరికాదు

### – శ్రీలక్ష్మీ శ్రీనివాస కన్‌స్ట్రక్షన్స్ ఎండీ విజయలక్ష్మి



**కుత్బుల్లాపూర్(ప్రశ్న న్యూస్)** తమ సంస్థపై నిరాధారమైన ఆరోపణలు చేయడం సరికాదని శ్రీ లక్ష్మీ శ్రీనివాస కన్‌స్ట్రక్షన్స్ ఎండీ గుర్రం విజయలక్ష్మి అన్నారు. సోమవారం బాచుపల్లిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అడ్వకేట్ నాగరాజుతో కలిసి ఆమె మాట్లాడుతూ మల్లంపేట్‌లోని విల్లాలకు సంబంధించి స్థానిక కౌన్సిలర్ భర్తతో పాటు కొందరు రాజకీయనాయకుల ప్రోద్బలంతో తమవద్ద విల్లాలు కొనుగోలు చేసిన వారితో నిరాధారమైన ఆరోపణలు చేయిస్తున్నారని, సర్వేనెంబర్ 170/3 లోని 1200 గజాల స్థలాన్ని 2021 ఏప్రిల్‌లో సౌభాగ్య, ఝాన్సిలక్ష్మి, రాఘవేంద్రలకు అమ్మడం జరిగిందని, వారు ఇప్పటి వరకు అందుబాటులో లేకపోవడంతో స్థలం ఖాళీగా ఉండటంతో కొందరు ప్రైవేటు వ్యక్తులు ఈ స్థలాన్ని కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. ఈ 1200 గజాల స్థలం పార్కు స్థలం కాదని, పబ్లిక్ ఎమినిటీస్‌లో ఎక్కడ కూడా లేదని విజయలక్ష్మి వివరించారు. తమకు ఇంకా డబ్బులు రావాల్సిన కొనుగోలు దారులను స్థానిక కౌన్సిలర్ భర్త రెచ్చగొడుతూ బ్లాక్‌మెయిల్ చేస్తున్నాడని విజయలక్ష్మి ఆరోపించారు. తమ వద్ద విల్లాలు కొనుగోలు చేసిన వారు ఎటువంటి ఆందోళనకు గురి కావద్దని కావాలనే కొందరు తమ సంస్థపై ఆరోపణలు చేస్తున్నారని, వారిపై చట్టపరమైన చర్యలు తీసుకునేలా మేము ముందుకు వెళ్తామని హెచ్చరించారు.

# దానంపై అనర్హత వేటు వేయండి

### - స్పీకర్ కు బీఆర్ఎస్ ఫిర్యాదు



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** ఎమ్మెల్యే దానం నాగేందర్ పై అనర్హత వేటు వేయాలని శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌కు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కోరారు. అధినేత కేసీఆర్ ఆదేశాల మేరకు స్పీకర్ ను కలిశామని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. స్పీకర్‌కు ఫిర్యాదు చేసిన ఎమ్మెల్యేల్లో పాడి కౌశిక్ రెడ్డితో పాటు కాలేరు వెంకటేశ్, ముఠా గోపాల్, బండారు లక్ష్మారెడ్డితో పాటు పలువురు నాయకులు ఉన్నారు. ఫిరాయింపుల నిరోధక చట్టం ప్రకారం రాజ్యాంగాన్ని గౌరవిస్తూ స్పీకర్ నిర్ణయం తీసుకోవాలని కోరారు. సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం మూడు నెలల్లో దానం పై అనర్హత వేటు పడటం ఖాయమన్నారు. ఒక పార్టీలో గెలిచి ఇంకో పార్టీ లోకి వెళ్ళటం సమంజసం కాదని పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. రేవంత్ రెడ్డి గతంలో పార్టీ మారిన వాళ్ళని రాళ్లతో కొట్టండి అంటూ చెప్పాడని గుర్తు చేశారు. అదే రేవంత్ రెడ్డి దానం ను బీడీ లు అమ్ముకునే వాడు అని చెప్పాడని తెలిపారు. ఇప్పుడు కాంగ్రెస్ లో చేర్చుకున్నారు అదే బీడీలు అమ్మిస్తారా? అని ప్రశ్నించారు. మూడు నెలలో పార్టీ మారిన వాళ్లపై చర్యలు తీసుకోవాలని సుప్రీం కోర్టు చెప్పిందన్నారు. నోరు ఉందని ఏది పడితే అది మాట్లాడటం సరికాదని తెలిపారు. మేము ఒక అడుగు వెనకడుగు వేశాం అంటే నాలుగు అడుగులు ముందుకు వేస్తామన్నారు. ఒక దెబ్బ మీరు కొట్టారు, మేము కొట్టడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. మీరు గేట్లు తెరిచారని అంటున్నారు మేము తెరిచే టైం వచ్చినప్పుడు తెరిస్తే ఎలా ఉంటుందో చూపిస్తామన్నారు. ఐదేళ్లు మేము ఈ ప్రభుత్వం కొనసాగాలనే కోరుకుంటున్నామని తెలిపారు. రేవంత్ రెడ్డి ఐదేళ్లు సీఎంగా ఉండొచ్చున్నారు.

# గంజాయిపై మంచిర్యాల డీసీపీ అశోక్ కుమార్ ఉక్కుపాదం

### జైపూర్ పరిధిలో కిలోన్నర గంజాయి పట్టివేత

### రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఏరివేత



**జైపూర్ ( ప్రశ్న న్యూస్ )** రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని మంచిర్యాల జిల్లా జైపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీసులు గంజాయిని పట్టుకున్నారు. దాదాపు రూ.38 వేల విలువ చేసే కిలోన్నర గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. అనంతరం ముగ్గురు నిందితులను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. ఈ మేరకు మంచిర్యాల జిల్లా డిప్యూటీ పోలీస్ కమిషనర్ అశోక్ కుమార్ వెల్లడించారు. మంచిర్యాల జోన్ పరిధిలో ఎవరైనా గంజాయి వాడినట్లు తెలిసినా, రవాణా చేసినా, విద్యార్థులకు, యువతకు వాటిని అమ్మినా కఠిన చర్యలు తీసుకుంటామని డీసీపీ అశోక్ కుమార్ హెచ్చరించారు. కార్యక్రమంలో జైపూర్ పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

# మంచిర్యాలలో ఏటీఏం దొంగ అరెస్ట్

### - నేరస్తులపై డీసీపీ అశోక్ కుమార్, సీపీ శ్రీనివాసులు నజర్

### - రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధిలో ఘటన

### - సీపీ, డీసీపీ ఆదేశాల మేరకు పోలీసుల పెట్రోలింగ్



**మంచిర్యాల (ప్రశ్న న్యూస్)** మంచిర్యాల జోన్ పరిధిలో ఏటీఏం దొంగను పోలీసులు అరెస్ట్ చేశారు. రామగుండం కమీషనరేట్ సీపీ, మంచిర్యాల డీసీపీ ఆదేశాల మేరకు సోమవారం మంచిర్యాల పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా మంచిర్యాల రైల్వే స్టేషన్ సమీపంలో మధ్యాహ్నం 2 గం.లకు ఓ వ్యక్తి అనుమానాస్పదంగా తిరుగుతూ కనిపించాడు. 30 ఏళ్ల గౌరవం మిశ్రా తండ్రి రామ్ శంకర్ మిశ్రా పెందులి గ్రామం, బంధకి తాలూకా ఫతేపూర్ జిల్లా ఉత్తర ప్రదేశ్ నివాసిని మంచిర్యాల పోలీసులు అరెస్ట్ చేశారు.

**అప్పట్లో బార్'లో వెయిటర్...**



సదరు వ్యక్తి అనుమానాస్పదంగా వ్యవహరిస్తున్న కారణంగా అదుపులోకి తీసుకుని విచారించామని ఇన్స్పెక్టర్ బన్సీలాల్ తెలిపారు. గతంలోనూ మంచిర్యాలలోని జనతా బార్ అండ్ రెస్టారెంట్ వర్కర్ గా పని చేసిన మిశ్రా, సులువుగా డబ్బులు సంపాదించాలనే అత్యాశతో రైల్వే స్టేషన్ వద్ద గల ఏటీఎం వద్ద రాత్రి 10:30 గంటల సమయంలో ఎస్బీఐ ఏటీఎం దగ్గరికి వెళ్లి కట్టర్ సాయంతో మెషిన్ ను పగలగొట్టాడని ఆయన పేర్కొన్నారు.

**పసిగట్టిన ఆటో డ్రైవర్లు...**

ఏటీఎం డోర్ ను బద్దలు కొట్టిన మిశ్రాను స్థానికంగా ఉన్న ఆటో డ్రైవర్లు వివరాలు అడగ్గా బ్యాగ్ వదిలి తప్పించుకుని పారిపోయాడని సీఐ అన్నారు. తమకు సమాచారం అందగానే నిందితుడి కోసం గాలించి అదుపులోకి తీసుకున్నామన్నారు. అనంతరం కట్టర్ సహా ఇతర ఆయుధాలను సీజ్ చేసినట్లు వివరించారు.

# చేవెళ్ల ఎంపీ సీటును కాంగ్రెస్ పార్టీ రూ. 100 కోట్లకు అమ్ముకుంది ?

### - ఎంపీ రంజిత్ రెడ్డిపై బీఆర్ఎస్ నాయకుడు కార్తీక్ రెడ్డి

**హైదరాబాద్:** : చేవెళ్ల ఎంపీ రంజిత్ రెడ్డిపై బీఆర్ఎస్ నాయకుడు పటోళ్ల కార్తీక్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రంజిత్ రెడ్డి తన స్వార్థం కోసం కన్నతల్లి లాంటి బీఆర్ఎస్ పార్టీని వీడి.. కాంగ్రెస్‌లో చేరారని ధ్వజమెత్తారు. చేవెళ్ల ఎంపీ సీటును కాంగ్రెస్ పార్టీ రూ. 100 కోట్లకు అమ్ముకుందని స్థానిక కాంగ్రెస్ నాయకులు మాట్లాడుకుంటున్నట్లు తెలిసిందని కార్తీక్ రెడ్డి తెలిపారు. తెలంగాణ భవన్‌లో పటోళ్ల కార్తీక్ రెడ్డి మీడియాతో మాట్లాడారు.రాజకీయాల్లో అవకాశాలు, అవసరాల కోసం పార్టీలు మారుతుంటారు. ఇవాళ దేశ రాజకీయాల్లో ఉన్న 90 శాతం మంది నాయకులు పార్టీలు మారుతున్న వారే. ఇది సర్వ సాధారణం. మోసం, దగా, నయవంచన, వెన్నుపోటు పొడిచే వారి గురించి ప్రజలకు చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. చేవెళ్ల నుంచి లోక్‌సభకు ప్రాతినిధ్యం వహిస్తున్న రంజిత్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీకి మోసం చేశారు. ఇదంతా ఆయన గురించే. ఐదేండ్ల కిందట మా ప్రాంతానికే కాదు.. రాష్ట్రానికి ఆయన ఎవరో తెలియని వ్యక్తి. ఆయన కరీంనగర్ వ్యక్తి అయినప్పటికీ.. పార్టీకి అండగా ఉన్నాడని చెప్పి, కేసీఆర్ చేవెళ్లలో అవకాశం ఇచ్చారు. కేసీఆర్ ఆదేశాల మేరకు రంజిత్ రెడ్డిని ఎంపీగా గెలిపించాం. మా ప్రాంతం వ్యక్తి కాకపోయినా కూడా మా ప్రాంతం ఆయనను గౌరవించింది. నాయకత్వం కూడా గౌరవించింది అని కార్తీక్ రెడ్డి తెలిపారు.రంజిత్ రెడ్డిని ఒక నాయకుడిగా తీర్చిదిద్దింది కేసీఆర్ అని కార్తీక్ రెడ్డి స్పష్టం చేశారు. రంజిత్ రెడ్డి తన కేరీర్ గ్రోత్‌లో కేసీఆర్ పాత్ర ఉందని పలుమార్లు చెప్పారు. తెలంగాణ ప్రాంతానికి ఒక పౌల్ట్రీ అసోసియేషన్ ఉండాలని, దానికి రూపకల్పన చేసింది కూడా కేసీఆరే. ఆ అసోసియేషన్‌కు రంజిత్ రెడ్డిని ప్రెసిడెంట్‌ను చేసింది కూడా కేసీఆరే. కష్టాల్లో ఉన్నప్పుడు పార్టీకి అండగా ఉండాల్సింది పోయి పార్టీని వీడడం ఎంత వరకు సమంజసం. అవకాశాలు, స్వార్థాల కోసం ఈ నయవంచన అవసరమా..? అని పటోళ్ల కార్తీక్ రెడ్డి ప్రశ్నించారు.చేవెళ్ల పార్లమెంట్ సీటును కాంగ్రెస్ పార్టీ రూ. 100 కోట్లకు అమ్మేసిందని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మాట్లాడుకుంటున్నారు.

జెండాలు మోసి పార్టీని నిలబెట్టిన వారికి ఫలితం లేకుండా పోతుందని స్థానిక నాయకత్వం ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. డబ్బు మూటలతో పార్టీ టికెట్లు, కార్యకర్తలను మీ వెంట తిప్పుకోవచ్చు. డబ్బు మూటలతో ప్రజలను కొనలేరు, ఓట్లను కొనలేరు. చేవెళ్ల ప్రాంత ప్రజలు మిమ్మల్ని తప్పకుండా ఓడగొడుతారని రంజిత్ రెడ్డిపై పటోళ్ల కార్తీక్ రెడ్డి నిప్పులు చెరిగారు.

# ఫెయిర్ అండ్ ఫ్రీ పార్లమెంట్ ఎలక్షన్ నిర్వహించాలి

### - జిల్లా ఎన్నికల అధికారిని, కలెక్టర్ ఇలా త్రిపాఠి.



**ములుగు** పార్లమెంట్ ఎలక్షన్ ఫెయిర్ అండ్ ఫ్రీ ఎలక్షన్ గా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారిని, కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా ఎన్నికల అధికారిని ఇలా త్రిపాఠి, రిటర్నింగ్ అధికారిని ఐటీడీఏ ప్రాజెక్టు ఆఫీసర్ చిత్రా మిశ్రా తో కలసి ఎస్ ఎస్ టి, ఎఫ్ ఎస్ టి, వి ఎస్ టి, సెక్టార్ అధికారులతో ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలుపై మొదటి దశ శిక్షణ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భారత కేంద్ర ఎన్నికల సంఘం విడుదల చేసిన మార్గదర్శకాల ప్రకారం పార్లమెంట్ ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ ఎన్నికల నిబంధనలను పాటించాలని అన్నారు. ములుగు నియోజకవర్గంలో పార్లమెంట్ ఎలక్షన్ కోసం 36 సెక్టార్లను ఏర్పాటు చేశామని ప్రతి సెక్టార్ కు ఒక సెక్టార్ అధికారిని నియమించామని తెలిపారు.ఎన్నికల విధులు నిర్వర్తించే అధికారులకు కేంద్ర ఎన్నికల సంఘం విడుదల చేసిన విధివిధానాలపై తప్పనిసరిగా అవగాహన కలిగి ఉండాలని వాటిని తూ.చా తప్పకుండా పాటించాలని సూచించారు.కేంద్ర ఎన్నికల సంఘం పార్లమెంట్ ఎలక్షన్ కోసం నోటిఫికేషన్ ఏప్రిల్ 18వ తేదీన విడుదల చేస్తుందని ఏప్రిల్ 18వ తేదీ నుంచి ఏప్రిల్ 20వ తేదీ వరకు నామినేషన్ల స్వీకరణ కొనసాగుతుందని, నామినేషన్ల పరిశీలన ఏప్రిల్ 26వ తేదీన జరుగుతుందని నామినేషన్ల ఉపసంహరణకు ఏప్రిల్ 29వ తేదీ వరకు అవకాశం ఉంటుందని మే 13వ తేదీన పోలింగ్ జరుగుతుందని , కౌంటింగ్ జూన్ 4వ తేదీన నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.కేంద్ర ఎన్నికల సంఘం ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన శనివారం నుండి ఎన్నికల ప్రవర్తన నియమావళి అమల్లోకి వచ్చిందని ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘన జరిగితే ఎన్నికల సంఘం నియమ నిబంధన ప్రకారం చర్యలు తప్పవని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రచారంలో భాగంగా కుల, మత ,వర్ణ, వర్గం, ప్రాంతాలపై విద్వేషాలు రెచ్చగొట్టే విధంగా వ్యాఖ్యలు చేయడం అని ఓటర్లను ప్రలోభాలకు గురి చేయడం మరియు బెదిరింపులకు పాల్పడడం తప్పుడు ప్రచారం చేయడం ఎన్నికల సంఘం నియమావళి ప్రకారం నేరమని అలాంటి ప్రచారాలు నిర్వహిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు.ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనలపై వచ్చిన ఫిర్యాదులను పరిష్కరించడం కోసం జిల్లాలో ఎంసిసి సర్వేలెన్సు బృందాలను ఏర్పాటు చేశామని అన్నారు.ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనలపై ప్రజలు స్వయంగా 1950 టోల్ ఫ్రీ నెంబర్ కు గాని సి విజిల్ యాప్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చు అని తెలిపారు. సి విజిల్ యాప్ లో ఫిర్యాదు చేసిన 100 నిమిషాల గడువులోపు అధికారులు క్షేత్రస్థాయికి చేరుకొని వచ్చిన ఫిర్యాదు పై చర్యలు తీసుకుంటారని అన్నారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున రాజకీయ పార్టీలకు రాజకీయ నాయకులకు సంబంధించిన వాల్ రైటింగ్ ఫ్లెక్సీలు ఫోటోలను ప్రభుత్వ కార్యాలయాల్లో 24 గంటల వ్యవధిలో రైల్వే స్టేషన్ బస్టాండ్ పెట్రోల్ బంక్ మొదలైన పబ్లిక్ ప్రాంతాలలో 48 గంటల వ్యవధిలోను అనుమతి లేని ప్రైవేట్ స్థలాలలో 72 గంటల వ్యవధిలో తొలగించాలని కలెక్టర్ ఆన్నారు.అనంతరం రిటర్నింగ్ అధికారిని ఐటీడీఏ ప్రాజెక్టు ఆఫీసర్ చిత్రా మిశ్రా మాట్లాడుతూ పోలింగ్ సెంటర్లలో దివ్యాంగుల ఓటర్లకు అన్ని ఏర్పాట్లు చేయాలని ప్రజలు నేరుగా సి విజిల్ మొబైల్ యాప్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చని వచ్చిన ఫిర్యాదులను అధికారులు వెంటనే పరిశీలించి అప్డేట్ చేయాలని అన్నారు. సెక్టర్, నోడల్ అధికారులు సంబంధిత పోలింగ్ కేంద్రాలను పరిశీలించాలని సమస్యలు ఉంటే ఉన్నత అధికారుల దృష్టికి తీసుకురావాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి. శ్రీజ, అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్ మహేందర్ జి, ఆర్డీవో సత్యపాల్ రెడ్డి , సెక్టార్ అధికారులు పాల్గొన్నారు.

# టీడీపీ చేరిన వైఎస్ఆర్సీపీ జెడ్పీటీసీ గిరిజోను



తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో సి. బెలగల్ మండల వైఎస్సార్సీపీ జెడ్పీటీసీ గిరిజోను 300 మంది కార్యకర్తలతో కలిసి తెలుగు దేశం పార్టీ కండువా వేసుకొని పార్టీలో చేరారు.ఆయనతోపాటు కర్నూల్ జిల్లా వైఎస్సార్సీపీ యూత్ వింగ్ అధ్యక్షుడు కె.సూర్య చంద్ర 200 మంది కార్యకర్తలతో కలిసి తెలుగు దేశంలో పార్టీలో చేరారు. అలాగే వైఎస్సార్సీపీ బి.సి సెల్ అధ్యక్షుడు మధు 50 మంది కార్యకర్తలతో కలిసి తెలుగు దేశం పార్టీలో చేరారు. అనంతరం తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ వైఎస్సార్సీపీ ప్రభుత్వం గత ఐదు సంవత్సరాలుగా రాష్ట్రాన్ని అంధకారంలోకి నెట్టింది అని, కోడుమూరు నియోజక వర్గంలో గత 20 రోజుల నుంచి భారీ సంఖ్యలో ప్రజలు తెలుగు దేశం పార్టీలో చేరుతున్నారని ఈ సారి ప్రజలందరి సహకారంతో కోడుమూరు నియోజక వర్గ ఎమ్మెల్యేల అభ్యర్థి బొగ్గుల దస్తగిరి ని గెలిపించి చంద్రబాబు నాయుడు కానుక ఇద్దామని తెలిపారు. అనంతరం జెడ్పీటీసీ జిరిజోను మాట్లడుతూ వైఎస్సార్సీపీ ప్రభుత్వంలో కోడుమూరు నియోజక వర్గంలో సీసీ రోడ్స్, డ్రైనేజీ పనులు ఏటువంటి అభివృద్ధి జరగలేదని బిటి రోడ్స్ నియోజక వర్గంలో మోకాలి లోతు గుంతలు వున్నాయని,అందుకే నియోజక వర్గ అభివృద్ధి జరగాలంటే తెలుగు దేశం పార్టీ తోనే సాధ్యమని విష్ణువర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో టీడీపీ గెలుపునకు కృషి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో టీడీపీ మాజీ జెడ్పీటీసీ చంద్రశేఖర్, మండల సీనియర్ నాయకులు చిన్న తిమప్ప,అమర్నాథ్ ఎంపీటీసీ ఈరన్న గౌడ్, ఈర్లదిన్నె వెంకటరామిరెడ్డి, ఏసన్న,దాసు,గోపాల్,రాముడు,బద్రి భారీ సంఖ్యలో కార్య కర్తలు పాల్గొన్నారు.

## ఎన్నికల నిర్వహణ విధులను
# అప్రమత్తంగా నిర్వర్తించండి

**- నోడల్ అధికారులను ఆదేశించిన జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి**



**నంద్యాల :** సార్వత్రిక ఎన్నికల నోటిఫికేషన్ వెలువడినందున ఎన్నికల నిర్వహణ విధులను అప్రమత్తంగా నిర్వహించాలని జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి 16 కమిటీల నోడల్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో ఎన్నికల నిర్వహణపై నోడల్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైనందున నోడల్ అధికారులకు అప్పగించిన విధులను బాధ్యతాయుతంగా చేపట్టేందుకు 16 కమిటీల నోడల్ అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. పోలింగ్ విధుల నిర్వహణకు కాంట్రాక్ట్ సిబ్బంది మినహా ఇంకా ఏదేని శాఖల సిబ్బందిని గుర్తించి మంగళవారం సాయంత్రంలోగా ఇవ్వాలని జిల్లా ట్రెజరీ అధికారులను ఆదేశించారు. అలాగే రాండమైజేషన్ పద్ధతిలో విధులు నిర్వహణకు షెడ్యూల్ తయారు చేసుకోవాలన్నారు. పోలింగ్ అధికారులకు శిక్షణ ఇచ్చేందుకు ట్రైనింగ్ షెడ్యూల్ ను పక్కాగా రూపొందించుకోవాలని ట్రైనింగ్ మేనేజ్మెంట్ నోడల్ అధికారిని ఆదేశించారు. మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్, ఫ్లయింగ్ స్క్వాడ్ టీమ్ లకు కేటాయించే వీడియో గ్రాఫర్లకు మంగళవారం శిక్షణ ఇవ్వాలని సూచించారు. పోలింగ్ శాతం తక్కువగా ఉన్న పోలింగ్ స్టేషన్ల పరిధిలో కారణాలు విశ్లేషించి పోలింగ్ శాంతాన్ని పెంచేందుకు ఓటర్లలో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. వృద్ధ ఓటర్లు, వికలాంగ ఓటర్లు, సర్వీస్ ఓటర్లకు వర్తించే పోస్టల్ బ్యాలెట్ పత్రాలపై కూడా ట్రైనింగ్ ఇవ్వాలన్నారు. ఎన్నికల పరిశీలన నిమిత్తం వచ్చే అబ్జర్వర్లకు వసతి, లైజన్ ఆఫీసర్ల కేటాయింపుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సివిల్ సప్లైస్ డిఎంను జేసి ఆదేశించారు. భారత ఎన్నికల సంఘం సూచించిన అన్ని అంశాలపై అప్రమత్తంగా ఉండి విధులను నిర్వహించాలని నోడల్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో డిఆర్ఓ పద్మజ, అన్ని కమిటీల నోడల్ అధికారులు పాల్గొన్నారు

# కళలకు నిలయం కోరుట్ల

**- సినీ గేయ రచయిత డాక్టర్ సుద్దాల అశోక్ 'తేజ**

**- ముగిసిన భారతీ సాహిత్య సమితి స్వర్ణోత్సవాలు**




**కోరుట్ల :** కోరుట్ల ప్రాంతం కవులకు, కళాకారులకు నిలయమని సినీ గేయ రచయిత, జాతీయ అవార్డు గ్రహీత డాక్టర్ సుద్దాల అశోక్'తేజ అన్నారు. భారతీ సాహిత్య సమితి స్వర్ణోత్సవాలను పురస్కరించుకొని కోరుట్ల పట్టణంలోని సినారే కళా భవనంలో గత 3 రోజులుగా జరుగుతున్న ఉత్సవాలు ఆదివారం ముగిశాయి. ముగింపు సభలో ప్రధాన వక్తగా పాల్గొన్న అశోక్'తేజ మాట్లాడుతూ కోరుట్ల, మెట్ పల్లి ప్రాంతాల్లో డాక్టర్ అందె వెంకట రాజం, శ్రీగాదె శంకర కవి, మురళీ మోహనాచార్య వంటి కవి పండితులతో పాటూ ఎందరో కళాకారులు తమదైన శైలిలో ప్రతిభను కనబరిచారన్నారు. సామాజిక చైతన్యంలో సాహిత్యం పాత్ర చాలా కీలకమైందని అశోక్ తేజ అభివర్ణించారు. తల్లిదండ్రులను, గురువులను గౌరవించే సంస్కృతి పిల్లలకు చిన్ననాటి నుండే అలవాటు చేయాలని, తాను ఎంత ఎత్తుకు ఎదిగిన సాహిత్యంలో తనకు కోరుట్ల ప్రాంతం తల్లి లాంటిదని, తనకు మార్గదర్శనం చేసిన ఈ గురువులను ఎన్నటికీ మరిచిపోలేనని అశోక్'తేజ పేర్కొన్నారు. తన 30 సంవత్సరాల సినీ జీవితంలో 19 వందల సినిమాలకు 4 వేలకు పైగా పాటలు రాశానని వివరించారు. తాను సాధించిన విజయంలో ఈ ప్రాంతంలోని తన గురువుల, మిత్రుల పాత్ర తప్పక ఉందని అశోక్'తేజ తన పాత జ్ఞాపకాలను సభాముఖంగా వివరించారు. ఆనంతరం కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జీ జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ సమాజంలో కవులు, కళాకారుల సాహిత్యం మంచి ప్రభావం చూపుతుందన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో సాహిత్యం పాత్ర గొప్పదన్నారు. ఇటీవల కాలంలో యువత మత్తు పదార్థాలకు బానిసై జీవితాలను కోల్పోతున్న విషయంగా అశోక్'తేజ ఒక సందేశాత్మక పాట రాయాలని కోరారు.

కోరుట్ల ప్రాంతంలో భారతీ సాహిత్య సమితి చేస్తున్న సాహిత్య సేవలు అభినందనీయమని నర్సింగరావు పేర్కొన్నారు. ఈ సందర్భంగా సమితి అధ్యక్ష, కార్యదర్శులు కంజర్ల రామాచార్య, బట్టు హరికృష్ణలు మాట్లాడుతూ భారతీ సాహిత్య సమితి పుట్టి 50 సంవత్సరాలు నిండిన సందర్భంగా జరిగిన 3 రోజుల ఉత్సవాల్లో మొదటి రోజు 'కవిగాయక సమ్మేళనం' రెండవ రోజు 'అష్టావధానం' మూడో రోజు సినీ గేయ రచయిత అశోక్ తేజకు 'స్వర్గీయ వరదాచార్యుల స్మారక పురస్కార ప్రదానం' కార్యక్రమాలు నిర్వహించామన్నారు. కోరుట్ల ప్రాంతంలో మరింతగా సాహిత్య సేవలు అందించడానికి సమితి ఎల్లవేళలా ముందుంటుందన్నారు. ఈ సందర్భంగా సాహిత్య సమితి వ్యవస్థాపకులు స్వర్గీయ డాక్టర్ అందె వెంకటరాజం రచించిన 'నింబగిరి నరసింహ శతకం' అనే పుస్తకాన్ని అశోక్ తేజ, నర్సింగరావులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు అందె రాజేంద్ర, రాజోజు భూమేశ్వర్, బ్రహ్మన్నగారి శంకరశర్మ, అందే శివప్రసాద్, ఆడెపు శేఖర్, కల్వకోట చంద్రప్రకాష్, రాస భూమయ్య, తత్వాది మాధవి రాజేంద్రప్రసాద్, గోనె శ్రీహరి, వనపర్తి చంద్రమోహన్ తదితరులు పాల్గొన్నారు.

## 85 ఏళ్ల వృద్ధులకు హోమ్ ఓటింగ్ సౌకర్యం.

**- సీనియర్ సిటీజేన్స్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్.**

**జగిత్యాల** 85 ఏళ్లు నిండిన వయోవృద్ధులు ఇంటి నుంచే ఓటు వేసే సౌకర్యం ఎన్నికల కమిషన్ కల్పించిందని తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి,జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ తెలిపారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సీనియర్ సిటీజేన్స్ కార్యాలయం కౌన్సెలింగ్ కేంద్రంలో ఆయన మాట్లాడారు

గత శాసనసభ ఎన్నికల్లో జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష జిల్లాలో హోమ్ ఓటింగ్ సౌకర్యం పకడ్బందీగా కల్పించిన విషయాన్ని గుర్తు చేశారు .హోమ్ ఓటింగ్ కోసం ఎప్రిల్ 22 లోపు దరఖాస్తు చేసుకోవాలని ,మరో మూడు రోజుల్లో హోం ఓటింగ్ దరఖాస్తుల స్వీకరణ ఉంటుందని తెలంగాణ ఎన్నికల ప్రధాన అధికారి వికాస్ రాజ్ సూచించారని ,85 ఏళ్ళు నిండిన వయో వృద్ధులు సద్వినియోగం చేసుకోవాలని తమ అసోసియేషన్ తరపున కోరారు. అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం,ఉపాధ్యక్షులు బొల్లం విజయ్,ఎండి.యాకూబ్, కోశాధికారి వెలుముల ప్రకాష్ రావు,ఆర్గనైజింగ్ కార్యదర్శి పి.ఆశోక్ రావు, పట్టణ అధ్యక్షుడు పి.సతీష్ రాజు,తదితరులు పాల్గొన్నారు.

## శాటిలైట్ ఫోన్లపై టాస్క్ ఫోర్స్
# అధికారులకు శిక్షణ



**విశాఖపట్నం** టాస్క్ ఫోర్స్ సిబ్బంది కూంబింగ్ సమయంలో ఉపయోగించే శాటిలైట్ ఫోన్ల వినియోగం గురించి బీఎస్ ఎన్ ఎల్ అధికారులు శిక్షణ ఇచ్చే కార్యక్రమం సోమవారం జరిగింది. బీఎస్ ఎన్ ఎల్ ఏజీఎం లక్ష్మీ నారాయణ శాటిలైట్ ఫోన్ల పనితీరు గురించి వివరించారు. వాటిని ఎలా ఉపయోగించాలి, ఎలాంటి ప్రాంతాల్లో వినియోగించాలి, వాటి వలన కలిగే ప్రయోజనం గురించి విశదీకరించారు. దీనిపై కూబింగ్ చేపట్టే అధికారులతో గ్రూప్ డిస్కషన్ చేపట్టారు. కొన్ని కేస్ స్టడీలను తెలిపారు. తరువాత టాస్క్ ఫోర్స్ ఎస్పీ శ్రీనివాస్ ఆపరేషనల్ టీమ్ లతో ఇంటరాక్ట్ అయ్యారు. శాటిలైట్ ఫోన్ల ద్వారా కమ్యూనికేషన్ ఎలా, ఎవరికి చేర వేయాలని తెలిపారు. దీనిద్వారా అత్యవసర సమయాల్లో మరో టీమ్ నుంచి సహకారం తీసుకునే వీలు ఉంటుందని చెప్పారు. ఎర్రచందనం స్మగ్లర్లను పట్టుకోడానికి దోహదపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ చెంచుబాబు, ఆర్ ఐ సురేష్ కుమార్ రెడ్డి, ఆర్ ఎస్ ఐలు, ఆపరేషన్ టీములు పాల్గొన్నారు.

## పదివేల కోట్లతో ముదిరాజ్
# కార్పోరేషన్ ఏర్పాటు చేయాలి

**హైదరాబాద్** 10వేల కోట్ల తో ముదిరాజ్ లకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని ముదిరాజ్ సంఘం నేతలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉస్మానియా యూనివర్సిటీ లో తెలంగాణ ముదిరాజ్ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో ముదిరాజ్ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ ఆత్మీయ సమ్మేళనంలో తెలంగాణలోని 33 జిల్లాల ముదిరాజ్ విద్యార్థులు ముదిరాజ్ సంఘం నాయకులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ముదిరాజులకు పదివేల కోట్లతో ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి విజ్ఞప్తి చేశారు ఈ సందర్భంగా ముదిరాజ్ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఆంజనేయులు,ముదిరాజ్ నాయకుడు హైకోర్టు అడ్వకేట్ రామారావు మాట్లాడుతూ జనాభా దామాషా ప్రకారం మేమెంతో మాకు మాకంత వాటా అన్ని రంగాల్లో కల్పించాలన్నారు. మత్స్యకారులకు రక్షణ చట్టం తీసుకురావాలని,అంతేకాకుండా ముదిరాజ్ విద్యార్థులకు హైదరాబాదులో హాస్టల్ వసతిని కల్పించాలన్నారు, బీసీ డీ నుండి బీసీఏకు రిజర్వేషన్ను అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.

# ఘోర రోడ్డు ప్రమాదం..
# ప్రమాదంలో ఇద్దరు దుర్మరణం



**షాద్ నగర్** రంగారెడ్డి జిల్లా షాద్నగర్ నియోజకవర్గం నందిగామ మండల పరిధిలోని ఎంఎస్ఎన్ కంపెనీ బైపాస్ రోడ్డులో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. మైసూర్ నుండి వారణాసి ఈకో కారు లో బయలుదేరిన ఆరుగురు పండితులు ప్రయాణిస్తున్న కారు షాద్ నగర్ వైపు నుండి ఎమ్మెస్ ఎన్ కంపెనీ సమీపాన రాగానే ప్రమాదవశాత్తు కారు చెట్టు కు ఢీకొని బోల్తా పడింది. ఈ ప్రమాదంలో ఇద్దరు పండితులు అక్కడికక్కడే మృతి చెందారు. గాయపడిన నలుగురికి చికిత్స కోసం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు.

## ఆర్యవైశ్య కార్పోరేషన్ ఏర్పాటుపై హర్షం

**- ఆర్యవైశ్య సంఘం తరుపున జువ్వాడి నర్సింగరావుకు సన్మానం**



**కోరుట్ల** తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్యవైశ్యులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయడం హర్షించదగ్గ పరిణామమని కోరుట్ల ఆర్యవైశ్య నాయకులు అన్నారు. ఆర్యవైశ్యుల పోరాట ఫలితంగా రాష్ట్ర ప్రభుత్వం ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు నిర్ణయం తీసుకోవడం హర్షనీయమని అన్నారు..ఇది ఆర్యవైశ్యుల ఐక్యతకు నిదర్శనం అన్నారు.. ఆర్యవైశ్యులకు ఏకతాటిపై తీసుకువచ్చిన కార్పొరేషన్ సాధనకు కృషి చేసిన నాయకులకు, కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు లను ఆర్యవైశ్య సంఘం తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా నర్సింగరావు కు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ అధ్యక్షుడు నేతి శ్రీకాంత్, లింగ ఉదయ్ కుమార్,చిట్పెల్లి రంజీత్,మంచాల మహేశ్,నేతి శ్రీనివాస్,రేగోండ సత్యనారాయణ,పడిగెల శ్రీనివాస్ తదితరులు పాల్గోన్నారు.

## రెండో రోజు కొనసాగుతున్న
# ప్రణీత్ రావు కస్టడీ విచారణ

**హైదరాబాద్** ఎస్ఐబి లో డిఎస్పీగా పనిచేసిన ప్రణీత్ రావు కస్టడీ, విచారణ రెండవ రోజ సోమవారం కొనసాగింది. బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్లో ప్రత్యేక దర్యాప్తు బృందం ప్రణీత్ రావును విచారించింది. ఈ నేపథ్యంలో పోలీసులు బంజారాహిల్స్ పి ఎస్ గేట్లు మూసివేసారు. లోపలికి ఎవరిని అనుమతించలేదు.

చంచల్ గూడా జైలు నుండి ప్రణీత్ రావు ను రెండవ రోజు కస్టడీ లోకి తీసుకున్నారు. ప్రణీత్ రావ్ సెల్ ఫోన్ ,లాప్టాప్ లో ఉన్న డేటా రిట్రీవ్ చేసినట్లు సమాచారం. ఎస్ఐబి కార్యాలయానికి ప్రణీత్ రావును తీసుకెళ్లిన స్టేట్ మెంట్ రీకార్డ్ చేసారు. ధ్వంసం చేసిన హార్డ్ డిస్క్ లు, రికార్డ్స్ మాయం చేసిన తీరు గురించి సీన్ రీ కన్స్ట్రక్ట్ చేసారు. 47 హార్డ్ డిస్క్ లను క్రొత్త వాటితో రీప్లేస్ చేసినట్టు ప్రణీతరావు ఒప్పుకున్నట్లుతెలిసింది. మరోవైపు సిరిసిల్లలో ఉన్న ప్రణీత్రావు నివాసానికి మరో బృందం పోలీసులు వెళ్లారు. అయన ఇంట్లో డైరీ ని స్వాధీనం చేసుకున్నారు. అన్ని పొలిటికల్ పార్టీ నేతల ఫోన్లు టాప్ చేసినట్టు అయన కన్ఫన్స్ చేసారు.

## 10వ తరగతి పరీక్షలను
# ప్రశాంతంగా నిర్వహించండి

**నంద్యాల :** జిల్లాలో 10వ తరగతి పరీక్షలను ప్రశాంతంగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకున్నామని జిల్లా కలెక్టర్ డా.కె. శ్రీనివాసులు వెల్లడించారు. సోమవారం నంద్యాల పట్టణం ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోని ప్రభుత్వ బాలికల పాఠశాల, రైల్వేస్టేషన్ రోడ్డులోని ఎస్పీజీ పాఠశాలలో నిర్వహిస్తున్న 10వ తరగతి పరీక్షా కేంద్రాలను జిల్లా ఎస్పీ కె. రఘువీర్ రెడ్డితో కలిసి కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా.కె. శ్రీనివాసులు మాట్లాడుతూ 10వ తరగతి పరీక్షలు వ్రాసే విద్యార్థినీ విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని రకాల సౌకర్యాలు కల్పించామన్నారు. ఎలాంటి మాల్ ప్రాక్టీస్ కు అవకాశం లేకుండా పకడ్బందీ చర్యలు తీసుకున్నామని కలెక్టర్ తెలిపారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఎక్కడ పేపర్ లీకేజైనా ఖీఖీ కోడ్ తో గుర్తించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకున్నామన్నారు. పరీక్షా కేంద్రంలోకి ఎలాంటి సెల్ ఫోన్ లు అనుమతించకుండా పకడ్బందీ చర్యలు తీసుకున్నామని కలెక్టర్ వివరించారు. భవిష్యత్తులో జరిగే పరీక్షలు కూడా ప్రశాంతంగా నిర్వహించేందుకు అన్ని రకాల జాగ్రత్త చర్యలు తీసుకోవాలని డీఈఓను సూచించామన్నారు. జిల్లా ఎస్పీ కె. రఘువీర్ రెడ్డి మాట్లాడుతూ 10వ తరగతి పరీక్షలను శాంతియుతంగా నిర్వహించేందుకు అవసరమైన పోలీసు బందోబస్తుతో పాటు మహిళా పోలీస్ సిబ్బందిని కూడా ఏర్పాటు చేశామన్నారు. పరీక్షా కేంద్రాల సమీపంలో 144వ సెక్షన్ తో పాటు జిరాక్స్ సెంటర్లను కూడా మూసి వేయడం జరిగిందన్నారు.

## పగడ్బందీగా పదవ తరగతి పరీక్షలు

**తుగ్గలి** మండల వ్యాప్తంగా సోమవారం రోజున ప్రారంభమైన పదవ తరగతి పరీక్షలను అధికారులు పకడ్బందీగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంఈఓ రమా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థుల కొరకు మండల వ్యాప్తంగా నాలుగు పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలియజేస్తాను.మండల కేంద్రమైన తుగ్గలిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు 200 మంది విద్యార్థులకు గాను 184 మంది హాజరుకాగా,16 మంది పరీక్షకు హాజరు కాలేదని,అదేవిధంగా నోవీ పాఠశాల యందు 123 విద్యార్థులకు గాను 121 మంది హాజరు కాగా ఇద్దరూ పరీక్షకు గైహాజరయ్యారని, జొన్నగిరి హైస్కూల్ నందు 181 మంది విద్యార్థులకు గాను 177 మంది విద్యార్థులు హాజరుకాగా నలుగురు గైహాజరయ్యారని, అదేవిధంగా వెండేకల్ ఆర్ఎస్ హైస్కూల్ నందు 161 మంది విద్యార్థులకు గాను 160 మంది హాజరు కాగా, ఒకరు పరీక్షకు గైహాజరయ్యారని మండల విద్యాధికారి రమా వెంకటేశ్వర్లు తెలియజేశారు.మండల వ్యాప్తంగా 665 మంది విద్యార్థులకు గాను 642 మంది పరీక్షకు హాజరు కాగా,23 మంది పరీక్షకు గైహాజరయ్యారని ఆయన తెలియజేశారు.పరీక్షా కేంద్రాల వద్ద విద్యార్థులకు కావలసిన అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేశామని ఎంఈఓ రమా వెంకటేశ్వర్లు తెలియజేశారు.పరీక్షా కేంద్రాల వద్ద ఎలాంటి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తుగ్గలి మరియు జొన్నగిరి ఎస్సైలు మల్లికార్జున,రామాంజనేయులు లు తమ పోలీస్ సిబ్బందితో కలిసి 144 సెక్షన్ ను అమలు చేసి పరీక్షను పగడ్బందీగా నిర్వహించారు.

## భూమిలేని పేదలకు ప్రభుత్వ భూమి
## పంచడమే నిజమైన దేశభక్తి.

**- అధికార యంత్రాంగం పేదల పక్షాన కాకుండా, కబ్జాదారులకు కొమ్ము కాస్తోంది.**



**బద్వేలు** బద్వేలు స్థానిక భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్) సిపిఎం కార్యాలయం పుచ్చలపల్లి సుందరయ్య భవనం నందు కామ్రేడ్ డి.వెంకటేష్ , పి.కదిరయ్య, ఈ.రమణయ్య అధ్యక్షతన "వ్యవసాయ కార్మిక సంఘం" ఆధ్వర్యంలో సోమవారం "రాజకీయ శిక్షణ తరగతులు" ప్రారంభమయ్యాయి. రాజకీయ శిక్షణ తరగతులను సిపిఎం జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్ ప్రారంభిస్తూ మాట్లాడుతూ... భూమిలేని పేదలకు ప్రభుత్వ భూములు పంచడమే నిజమైన దేశభక్తి అని తెలిపారు. భూమిలేని నిరుపేదలు గ్రామాల్లో కట్టు బానిసలుగా నూటికి 25 శాతం మంది జీవిస్తున్నారని వెల్లడించారు. పేదలపై పెద్దలు వాక్చాతుర్యంతో అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని, అభాండాలు వేస్తున్నారని ఆరోపించారు. భూమికోసం, ఇంటి స్థలం కోసం ప్రతిఘటన




ఉద్యమాలతోనే ప్రజల నిజమైన సమగ్ర అభివృద్ధి సాధ్యపడుతుందని తెలిపారు. భారత రాజ్యాంగం మహాత్మా గాంధీ, జవహర్లాల్ నెహ్రూ, సుభాష్ చంద్రబోస్, అంబేద్కర్ లాంటి మహానుభావులు పేదల అనుకూల అంశాలు చేర్చి, పేదలకు దీర్ఘకాలిక ప్రయోజనాలు సమకూర్చడానికి, ప్రభుత్వ యంత్రాంగానికి అధికారాలు ఇస్తే, పేదల పక్షాన కాకుండా, అబ్జాదారులకు కొమ్ము కాస్తోందని విమర్శించారు. నిస్వార్థపరులైన పాలకులు కనిపించడం లేదని, స్వేచ్ఛగా జరగాల్సిన ఎన్నికలు ధనస్వామ్యం అయిపోయాయని విమర్శించారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు జి.శివకుమార్ మాట్లాడుతూ.. పేదలకు ఉచితంగా ప్రభుత్వ భూములు ఇండ్ల స్థలాలు పంచేవరకు ఉద్యమాలు ఆగవని, ప్రభుత్వ భూముల్లో గుడిసెలు వేసుకుని ఉన్న పేదలను సర్వే చేసి, అర్హుల లిస్టు ప్రకటించి, వారికి పట్టాలు, పక్కా బిల్డింగులు, కనీస మౌలిక సౌకర్యాలు మంజూరు చేయాలని, కడప జిల్లా కలెక్టర్ కు, బద్వేల్ ఆర్డిఓ గారికి విజ్ఞప్తి చేస్తున్నామని తెలిపారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వి.అన్వేష్ మాట్లాడుతూ... ప్రజల ఆస్తులను కబ్జా చేస్తున్న కబ్జాకోరులపై "ల్యాండ్ గ్రాబింగ్ కేసులు" రెవెన్యూ అధికారులు పెట్టటానికి ధైర్యం లేదని, పేదలు వేసుకున్న ప్రభుత్వ భూముల్లోని గుడిసెలను కూల్చడానికి, కాల్చడానికి, అక్రమ కేసులు బనాయించడానికి మాత్రం ధైర్యం ప్రదర్శిస్తున్నారని ఇది అధికార యంత్రాంగం దిగజారుడుతనానికి నిదర్శనమని, ఇప్పటికైనా మేమిచ్చే భూకబ్జా నేర ప్రవృత్తి కలిగిన పేర్లపై క్రిమినల్ కేసులో రెవిన్యూ వారు పెట్టి రిమాండ్లకు పంపించాలని లేకపోతే భూకబ్జాదారుల భరతం వ్యవసాయ కార్మిక సంఘం పడుతుందని వారి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బద్వేల్ రూరల్ మండలం సిపిఎం కన్వీనర్ బి.వెంకటేష్, గోపవరం మండలం రూరల్ సిపిఎం కన్వీనర్ పి.కదిరయ్య, చేతి వృత్తిదారుల సమన్వయ కమిటీ కన్వీనర్ ఈ.రమనయ్య, ఆవాజ్ జిల్లా అధ్యక్షులు పి.చాంద్ బాషా వ్యవసాయ కార్మిక సంఘం కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## చేపల వేటకు వెళ్లి అనుమానాస్పదిలో వ్యక్తి మృతి

శామీర్పేట : మురుచింతలపల్లి మండలం కొల్తూరు గ్రామానికి చెందిన గుర్రాల స్వామి (35), కొండా అశోక్, దొరవారి కృష్ణ, ముగ్గురు కలిసి తుర్కపల్లి మలక్పేట్ మధ్యలో గల మల్కచెరువులో శనివారం చేపలు పట్టడానికి వెళ్లారు. అక్కడనే మద్యం సేవించాలని సమాచారం. కొండ అశోక్ దొరవారి కృష్ణ ఇంటికి తిరిగి వచ్చేశారు. గుర్రాల స్వామి మాత్రం ఇంటికి రాలేదు. చుట్టుపక్కల తెలిసిన ప్రాంతాల వద్ద ఎక్కడ వెతికిన ఆచూకీ లభించలేదు. మలక చెరువులో శవం తేలియాడుతూ కనిపించడంతో గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. అనుమానస్పదంగా వ్యక్తి మృతి చెందాడని కుటుంబీకులు ఆరోపిస్తున్నారు. మృతదేహాన్ని కొండ అశోక్ ఇంటి ముందు వేసి ధర్నా చేస్తున్నారు.

## అధికార పార్టీకి ధరణి దడ

వంద రోజులైనా ధరణి రద్దు చేయలేదు. ఇక పెండింగ్‌లో ఉన్న సమస్యల పరిష్కారానికి కూడా ఎలాంటి చొరవ చూపలేదు. దీంతో దీని ప్రభావం వచ్చే పార్లమెంటు ఎన్నికలపై పడుతుందని కాంగ్రెస్ ఆందోళన చెందుతోంది. బీఆర్ఎస్ ఓటమికి కారణాల్లో ధరణి పోర్టల్ కూడా ఒకటి.

### ఈనెల 1 నుంచి పరిశీలన..

పెండింగ్‌లో ఉన్న లక్షలాది ధరణి సమస్యల పరిష్కారానికి భూపరిపాలన విభాగం కమిషనర్ ఇటీవలే చర్యలు చేపట్టింది. మార్చి 1 నుంచి స్పెషల్ డ్రైవ్ చేపట్టింది. పోర్టల్ ద్వారా దరఖాస్తులు పరిశీలిస్తూ ఆర్డీవో, తహసీల్దార్లకు రెఫర్ చేస్తోంది. అయితే ఇప్పటి వరకు పరిష్కారం మాత్రం కాలేదు. ఈ క్రమంలో ఎన్నికల షెడ్యూల్ రావడంతో ఇప్పట్లో పరిష్కారం అయ్యే అవకాశం లేదు.

### పట్టాలు అందక..

తెలంగాణలో ధరణి పోర్టల్ తెచ్చాక అనేక మంది రైతుల వివరాలు నమోదు చేయలేదు. కొందరి వివరాలు తప్పుగా నమోదు చేశారు. దీంతో రైతులు ఏళ్లుగా సమస్యల పరిష్కారం కోసం అధికారుల చుట్టూ తిరుగుతున్నారు. కానీ, గత ప్రభుత్వం పరిష్కరించలేదు. పట్టాలు అందకపోవడంతో పథకాలకు కూడా అర్హత లేకుండా పోయింది. ఈ నేపథ్యంలోనే కాంగ్రెస్ ధరణి రద్దు చేస్తామని హామీ ఇచ్చింది. కానీ వంద రోజుల పాలనలో నెరవేర్చలేదు. దీంతో పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ మరోసారి నచ్చజెప్పాల్సిన పరిస్థితి ఏర్పడింది. ప్రక్రియ కొనసాగుతోందని, కోడ్ ముగియగానే పరిష్కారం అవుతాయని ఓటర్లకు కాంగ్రెస్ చెప్పే అవకాశం ఉంది. దీనిని ఓటర్లు ఏమేరకు నమ్ముతారో చూడాలి.

## ఏదీ దాచిపెట్టడానికి వీల్లేదు

దాచిపెట్టలేదని, డేటా మొత్తం అందజేసినట్టు తెలియజేస్తూ గురువారం సాయంత్రం 5 గంటల్లోగా అఫిడవిట్ సమర్పించాలని ఎస్బీఐ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్‌ను ఆదేశించింది. అలాగే, ఎస్బీఐ ఇచ్చిన వివరాలను వెబ్‌సైట్‌లో ఉంచాలని కేంద్ర ఎన్నికల కమిషన్‌కు సూచించింది. కాగా, గత నెలలో ఎన్నికల బాండ్ల పథకాన్ని రద్దుచేసిన అత్యున్నత న్యాయస్థానం గత ఐదేళ్లలో బాండ్లను కొనుగోలు చేసిన వ్యక్తులు, సంస్థలు వివరాలను వెల్లడించాలని తేల్చిచెప్పింది. 'ఏం వెల్లడించాలో మీరు మాకు చెప్పండి మేము వెల్లడిస్తాం' అన్నట్లుగా ఎస్బీఐ వైఖరి ఉంది. అది సరైంది కాదు. మేము అన్ని వివరాలు" అని చెప్పినప్పుడు డేటా అంతా అని అర్థం' అని సీజేఐ అసహనం వ్యక్తం చేశారు. 'ప్రతి సమాచారం బయటకు రావాలి వివరాలన్నీ బయటకు రావాలి. ఏదీ అణచివేయబడలేదని మేము నిర్ధారించాలనుకుంటున్నాం' అని వ్యాఖ్యానించారు.

## మార్చి 27 నుంచి జగన్ 'మేమంతా సిద్ధం'

ఎన్నికల ప్రచారం ప్రారంభించనున్నట్లు సమాచారం. మేమంతా సిద్ధం పేరుతో రాష్ట్రవ్యాప్తంగా బస్సు యాత్ర చేపట్టనున్నట్లు తెలిసింది. శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం నుంచి ప్రారంభం కానున్న బస్సు యాత్ర ఇడుపులపాయలో ముగియనుంది. మొత్తం 21 రోజులపాటు జరిగే బస్సు యాత్రలో అన్ని నియోజవర్గాలను కవర్ చేసేలా వైసీపీ శ్రేణులు రూట్ మ్యాప్ సిద్ధం చేసినట్లు తెలిసింది. బస్సుయాత్రలో ప్రతి నియోజకవర్గాన్ని చుట్టేసేలా జగన్ ప్లాన్ చేస్తున్నారట. అలాగే ప్రతిరోజూ ఒక బహిరంగసభలో జగన్ పాల్గొనేలా రూట్ మ్యాప్ సిద్ధం చేస్తున్నారు. తొలి విడతలో బస్సు యాత్ర చేపట్టనున్న జగన్ ఆ తర్వాత ఎన్నికల ప్రచార సభలలో పాల్గొంటారు. మరోవైపు ఎన్నికల ప్రచారం సమయంలోనూ జగన్ ఓ సెంటిమెంట్ ఫాలో అవుతున్నారు. 2019 ఎన్నికల సమయంలో ఇడుపులపాయలోని వైఎస్ఆర్ ఘాట్ వద్ద నివాళులు అర్పించి అభ్యర్థులను ప్రకటించారు జగన్. నాటి ఎన్నికల్లో 151 అసెంబ్లీ, 22 ఎంపీ సీట్లలో వైసీపీ విజయఢంకా మోగించింది. ఇక ఈసారి కూడా అప్పటిలాగే ఇడుపులపాయలోనే అభ్యర్థుల జాబితా విడుదల చేశారు. ఇక బస్సు యాత్ర విషయానికి వస్తే వైఎస్ జగన్ విజయ శంఖారావం యాత్ర ప్రారంభమైన దగ్గర నుంచే ఇప్పటి బస్సు యాత్ర కూడా ప్రారంభం కానుంది. ఇచ్ఛాపురం నుంచే జగన్ బస్సు యాత్ర ప్రారంభం కానున్నట్లు సమాచారం. మేమంతా సిద్ధం అంటూ జరిగే ఈ బస్సు యాత్ర ద్వారా ఐదేళ్ల పాలనలో అందించిన సంక్షేమ పథకాల లబ్ధిని జగన్ ప్రజలకు వివరించనున్నారు. అలాగే ఎన్డీయే కూటమిని టార్గెట్‌గా చేసుకుని ప్రచారం నిర్వహించనున్నారు.

### వైనాట్ 175

'వైనాట్ 175' ఇదే నినాదంతో సీఎం జగన్ దూసుకెళ్తున్నారు. అందుకు అనుగుణంగానే ఇటీవల 175 అసెంబ్లీ, 24 ఎంపీ స్థానాల్లో అభ్యర్థుల జాబితాను ఇటీవల విడుదల చేశారు. గత ఎన్నికల్లో 151 స్థానాల్లో గెలుపొందిన జగన్ ఈసారి 175 నియోజకవర్గాల్లోనూ విజయం సాధించేలా అభ్యర్థులు, పార్టీ శ్రేణులు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేస్తున్నారు. ఇందులో భాగంగానే అభ్యర్థుల ఎంపికలో అన్ని జాగ్రత్తలు తీసుకున్నారు. సామాజిక సమీకరణాలు, అభ్యర్థుల బలాబలాలను బేరీజు వేసుకుని సీట్లు కేటాయించారు. పార్లమెంటరీ స్థానాల్లోని అన్ని నియోజకవర్గాలను కవర్ చేసేలా ఇడుపులపాయ నుంచి ఇచ్ఛాపురం వరకూ బస్సు యాత్ర చేపట్టేందుకు సిద్ధమయ్యారు. తాము చేసిన సంక్షేమాన్ని ప్రజలకు వివరించి వారి సూచనలు, సలహాలు తెలుసుకోనున్నారు. అన్ని వర్గాల ప్రజలతోనూ మమేకం కానున్నారు. ఇప్పటికే రీజియన్ల వారీగా 'సిద్ధం' సభలను నిర్వహించారు. ఇప్పుడు 'మేమంతా సిద్ధం' బస్సు యాత్రతో ప్రజలను నేరుగా కలిసి ప్రభుత్వ పథకాలు, జరిగిన మంచిని వివరించనున్నారు. ప్రతి రోజూ ఉదయం ఇంటరాక్షన్.. మధ్యాహ్నం బహిరంగ సభ ఉండనున్నట్లు సమాచారం. కొన్ని నెలల ముందు నుంచే ఆయా నియోజకవర్గాల్లో సామాజిక సాధికార బస్సు యాత్రలతో మంత్రులు, నేతలు ప్రజల్లోకి వెళ్లారు. ఇప్పుడు సీఎం జగనే నేరుగా రంగంలోకి దిగనున్నారు. ఓ వైపు సిద్ధం సభలతో ఫుల్ జోష్ లో ఉన్న వైసీపీ శ్రేణులకు సీఎం జగన్ బస్సు యాత్ర రెట్టింపు ఉత్సాహాన్నిస్తుందని పార్టీ వర్గాలు భావిస్తున్నాయి. గతంలో పాదయాత్రతో జగన్ ప్రజలకు చేరువయ్యారు. రోడ్ షోలు, బహిరంగ సభలతో సూపర్ సక్సెస్ అందుకున్నారు. ఈసారి కూడా ఎక్కువగా ప్రజల్లోనే ఉంటూ భారీ విజయం అందుకోవాలని ప్లాన్ చేస్తున్నారు. అందుకు అనుగుణంగానే పార్టీ రీజనల్ కోఆర్డినేటర్లకు కీలక సూచనలు ఇచ్చారు. పాలనాపరంగా ఇబ్బందులు తలెత్తకుండా ప్రచారం నిర్వహించేలా చర్యలు చేపడుతున్నారు.

## బీఆర్ఎస్‌లోకి ఆర్ఎస్ ప్రవీణ్

కాంగ్రెస్ పార్టీలో, ఇటు బీజేపీలో చేరిపోతున్నారు. దీంతో బీఆర్ఎస్ మెల్లగా ఖాళీ అవుతుంటే బీఎస్పీ మాజీ అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మాత్రం ఇచ్చిన మాటకు కట్టుబడి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఎర్రవెల్లి ఫామ్ హౌస్‌లో బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ సమక్షంలో గులాబీ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ బలమైన తెలంగాణ వాదానికి బహుజన వాదం కలిస్తే బాగుంటుందని అభిప్రాయపడ్డారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్, బీఎస్పీ పొత్తు కుదుర్చుకున్నామని కానీ కొన్ని శక్తుల వల్ల పొత్తు రద్దు చేసుకోవాలని తనపై మాయావతి ఒత్తిడి చేశారని చెప్పుకొచ్చారు ఆర్ఎస్పీ. అలా చేయటం ఇష్టం లేకే బీఎస్పీకి రాజీనామా చేశానని స్పష్టం చేశారు. కేసీఆర్‌లాగే ప్రవీణ్ కుమార్ కూడా మడమ తిప్పడని మాట ఇస్తే మాటకు కట్టుబడి ఉండాలన్న ఉద్దేశంతోనే బీఆర్ఎస్ పార్టీలో చేరాలని నిర్ణయం తీసుకున్నానని తెలిపారు. పాలమూరు బిడ్డ అంటూ సుతిమెత్తగా పొగుడుతూనే మరోవైపు వార్నింగ్ ఇస్తున్నారని ఆరోపించారు. టీఎస్పీఎస్సీ ఛైర్మన్ పదవి ఇస్తానని సీఎం రేవంత్ రెడ్డి చెప్పిన మాట వాస్తవమేనని కానీ తాను ప్రజాక్షేత్రంలో ఉండాలని నిర్ణయించుకున్నానని, అందుకే ఆ ఆఫర్‌ను తిరస్కరించారని స్పష్టం చేశారు ఆర్ఎస్పీ. అయితే కాంగ్రెస్ గేట్లు తెరిస్తే వెళ్లే గొర్రెలమందలో తాను ఒక గొర్రెను కాలేనని సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలకు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కౌంటర్ ఇచ్చారు. తమ కార్యకర్తలు ఆర్థికంగా పేదలు కావచ్చు కానీ సైద్ధాంతికంగా పేదలు కాదని ఆర్ఎస్పీ చెప్పుకొచ్చారు. రాష్ట్రం నలుమూలలు తిరిగి బహుజన వాదాన్ని ప్రచారం చేస్తామని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా బీఎస్పీకి చెందిన దాదాపు 80 మంది నేతలు కూడా కారు పార్టీలో చేరారు.

## చల్లబడిన నగరం, పలుచోట్ల వర్షం

బెంబేలెత్తిన నగర ప్రజలకు.. ఈ వాన కాస్త ఉపశమనం కలిగించింది. పలుచోట్ల ఉరుములు, మెరుపుల, ఈదురుగాలులతో కూడిన వర్షం పడింది. దీంతో వాతావరణం ఒక్కసారిగా చల్లబడింది. ఈ కూల్ వెదర్‌లో నగరవాసులు సేదతీరారు. కుత్బుల్లాపూర్ పరిధిలోని చింతల్, ఐడీపీఎల్, షాపూర్ నగర్, జీడిమెట్లలో వర్షం కురిసింది. ఇక సంగారెడ్డి జిల్లాలో ఉరుములు మెరుపులతో కూడిన వర్షం పడింది.

పటాన్ చెరు, రామచంద్రాపురం, బీహెచ్ఎల్ పరిసర ప్రాంతాల్లో వర్షం పడింది. రాష్ట్రంలోని ఇతర ప్రాంతాల్లో కూడా ఆదివారం, సోమవారం వానలు కురిశాయి. కరీంనగర్, జగిత్యాల, నిజామాబాద్, కామారెడ్డి, సిరిసిల్ల, సిద్దిపేట, మెదక్, జనగామ, సంగారెడ్డి, యాదాద్రి, వికారాబాద్, హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల్లో వాతావరణం చల్లబడింది. పలు ప్రాంతాల్లో చిరుజల్లులు కురిశాయి. మరో మూడు నాలుగు రోజులు హైదరాబాద్ తోపాటు తెలంగాణలోని పలు జిల్లాల్లో మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, నారాయణపేట జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది.

## ఢిల్లీ లిక్కర్ స్కాంలో కవితే కీలకం

నిర్వహించామని, ఆ సమయంలో కవిత బంధువులు ఆటంకం కలిగించాని ప్రకటనలో తెలిపింది. ఆప్ లీడర్లతో కలిసి కవిత అక్రమాలకు పాల్పడినట్లు తేలిందని ఈడీ ప్రకటించింది. రూ.100 కోట్ల మొత్తాన్ని ఆప్ నాయకులకు చేర్చడంలో కవిత కీలక పాత్ర పోషించారని ప్రకటనలో తెలిపింది.

### కేటీఆర్, హరీష్ రావు ములాఖత్

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు సోమవారం సాయంత్రం ఈడీ కార్యాలయానికి వెళ్లారు. ములాఖత్‌లో భాగంగా వీరిద్దరు కవితను ఈడీ కేంద్ర కార్యాలయంలో కలిశారు. కవితను ప్రతిరోజు సాయంత్రం 6 గంటల నుంచి 7 గంటల వరకు కలిసేందుకు కోర్టు అనుమతించింది. మరోవైపు కవితతో ములాఖత్ కోసం భర్త అనిల్ రాలేదు. ఆయనకూ ఈడీ నోటీసులు జారీ చేసింది. తాను విచారణకు హాజరు కాలేనని ఈడీకి లేఖ రాశారు. పది రోజుల వరకు ఈడీ కార్యాలయానికి రాలేనని లేఖలో పేర్కొన్నట్లుగా తెలుస్తోంది. అందుబాటులో ఉండి ఈడీ విచారణక హాజరు కాలేదన్న అభిప్రాయం వస్తుందనే ఆయన ములాఖత్‌కు దూరంగా ఉన్నట్లుగా భావిస్తున్నారు.

### ఈడీపై సుప్రీంకోర్టులో కవిత పిటిషన్

దర్యాప్తు సంస్థ ఈడీపై చర్యలు తీసుకోవాలంటూ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు ఎమ్మెల్సీ కవిత. సుప్రీం కోర్టులో ఢిల్లీ లిక్కర్ కేసుకి సంబంధించి విచారణ జరుగుతుండగానే, అదే కేసులో తనను అరెస్టు చేశారని ఆమె ప్రస్తావించారు. తనను అరెస్ట్ చేయబోమంటూ గతంలో సుప్రీంకోర్టుకి ఈడీ అధికారులు తెలిపారని, సర్వోన్నత న్యాయస్థానానికి మాటిచ్చి తప్పారని తన పిటిషన్ లో పేర్కొన్నారు.దర్యాప్తు సంస్థ ఈడీ కోర్టు ధిక్కరణకు పాల్పడిందని అన్నారు కవిత. ఈడీపై తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. 19వ తేదీన ఆమె పిటిషన్ విచారణకు వచ్చే అవకాశం ఉంది.

## ప్రజాగళం సభ ఎఫెక్ట్

షెడ్యూల్ వెల్లడైన నేపథ్యంలో ప్రజాగళం పేరుతో మరిన్ని సభలు నిర్వహించేందుకు సిద్ధం కావాలని చంద్రబాబు నేతలకు తెలియజేశారు. ఈ సందర్భంగానే ప్రజాగళం సభను విఫలం చేసేందుకు పోలీసులు ప్రయత్నించారని, పలువురు టీడీపీ నేతలు అధినేత దృష్టికి తీసుకెళ్లారట.

### ప్రజాగళం సభ- సీఈవోకు కూటమి ఫిర్యాదు

మరోవైపు పల్నాడులో జరిగిన ప్రజాగళం సభలో భద్రతా వైఫల్యం మీద ఏపీ ఎన్నికల ప్రధానాధికారి ముకేష్ కుమార్ మీనాకు కూటమి పార్టీలు ఫిర్యాదు చేశాయి. ప్రధాని పాల్గొన్న సభలో సెక్యూరిటీ వైఫల్యం ఉందని సీఈవోకు ఫిర్యాదు చేశారు. అలాగే పల్నాడు ఎస్పీ రవిశంకర్ రెడ్డి వ్యవహారశైలి మీద కూడా టీడీపీ, బీజేపీ, జనసేన కూటమి నేతలు ఎన్నికల ప్రధానాధికారికి ఫిర్యాదు చేశారు. ప్రధాని పాల్గొనే సభ గురించి పోలీసులకు ముందస్తు సమాచారం ఇచ్చినా సరిగా ఏర్పాట్లు చేయలేదని టీడీపీ నేతలు ఆరోపిస్తున్నారు. నలుగురు అధికారులపై ఈసీకి ఫిర్యాదు చేసినట్లు తెలిసింది.

## బీఆర్ఎస్ దోచుకుంటే కాంగ్రెస్ ఏటీఎంగా మార్చుకుంది

రావడం ఖాయం. భారత్ అభివృద్ధి చెందితేనే తెలంగాణలోనూ అభివృద్ధి జరుగుతుంది. బీఆర్ఎస్ పై ప్రజలకు ఉన్న ఆగ్రహం గత అసెంబ్లీ ఎన్నికల్లో బయటపడింది. తెలంగాణ అభివృద్ధికి రూ.వేల కోట్లు ఖర్చుచేస్తున్నాం. మాకు అధికారం కంటే ప్రజా సంక్షేమమే ముఖ్యం.' అని మోదీ పేర్కొన్నారు.

### బీఆర్ఎస్ దోపిడీ.. కాంగ్రెస్ ఏటీఎం

ఎన్నికల తర్వాత కాంగ్రెస్, బీఆర్ఎస్ పని అయిపోతుందని మోదీ అన్నారు. పదేళ్ల పాటు బీఆర్ఎస్ తెలంగాణను దోచుకుంటే.. ఇప్పుడు కాంగ్రెస్ రాష్ట్రాన్ని ఏటీఎంలా మార్చుకుంటోందని మండిపడ్డారు. రాష్ట్రాన్ని దోచుకున్న వారిని తాము వదిలిపెట్టమని స్పష్టం చేశారు. 'తెలంగాణలో బీజేపీ అధికారంలో ఉంటే ఎంతో అభివృద్ధి చెంది ఉండేది. పసుపు రైతులను బీఆర్ఎస్, కాంగ్రెస్ ఎన్నడూ పట్టించుకోలేదు. బీజేపీ ప్రభుత్వం పసుపు రైతులకు ఎంతో మేలు చేసింది. బీఆర్ఎస్ పై అవినీతి ఆరోపణలు చేసిన కాంగ్రెస్ ఇప్పుడు ఆ ఫైల్స్ పక్కన పెడుతోంది. కాళేశ్వరం అవినీతిలో బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు కుమ్మక్కయ్యాయి. బీఆర్ఎస్ అవినీతిపై కాంగ్రెస్ దర్యాప్తు చేయడం లేదు. లిక్కర్ స్కాంలోనూ బీఆర్ఎస్ కమీషన్లు తీసుకుంది. ఢిల్లీలో కుటుంబ పార్టీల పెద్దలకు తెలంగాణ నుంచి డబ్బులు వెళ్తున్నాయి. దేశంలో ఏ దోపిడీ పరిశీలించినా.. దాని వెనుక కుటుంబ పార్టీలే ఉన్నాయి. 2జీ స్పెక్ట్రమ్ కేసులో డీఎంకే పేరు బయటకు వచ్చింది. నేషనల్ హెరాల్డ్ కేసులో కాంగ్రెస్ పేరు ఉంది. ఇప్పుడు అలాంటి పార్టీల జాబితాలో బీఆర్ఎస్ చేరింది.' అంటూ మోదీ తీవ్ర ఆరోపణలు చేశారు.

### 400లకు పైగా సీట్లు ఖాయం

దేశంలో లోక్ సభ ఎన్నికలకు షెడ్యూల్ విడుదలైందని గడిచిన 3 రోజుల్లో రెండుసార్లు తెలంగాణకు వచ్చానని ప్రధాని మోదీ తెలిపారు. రానున్న ఎన్నికల్లో బీజేపీకి దేశవ్యాప్తంగా 400కు పైగా సీట్లు రావడం ఖాయం. తెలంగాణ ప్రజలు మార్పు కోరుతున్నారు. రాష్ట్రంలో బీజేపీకి బలం పెరుగుతోంది. కాంగ్రెస్, బీఆర్ఎస్ తగ్గుతున్నాయి. నేను భారతమాత పూజారిని. తెలంగాణ ప్రజలు వికసిత్ భారత్ కు ఓటు వేయబోతున్నారు. ఇక్కడ బీజేపీకి ఎన్ని సీట్లు వస్తే అంత పవర్ నాకు వస్తుంది. దేశంలో మూడోసారి బీజేపీ ప్రభుత్వం రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.

## తెలంగాణ గవర్నర్ తమిళిసై రాజీనామా

తమిళనాడుకు చెందిన తమిళిసై ఈసారి ఎంపీగా పోటీ చేసేందుకు సిద్ధమైనట్లు సమాచారం. చెన్నై సెంట్రల్ నియోజకవర్గం నుంచి బీజేపీ తరపున పోటీ చేసేందుకు గానూ రాజ్యాంగబద్ధమైన గవర్నర్ పోస్టుకు ఆమె రాజీనామా చేసినట్లు విశ్వసనీయవర్గాల సమాచారం. తమిళిసై పార్లమెంట్ ఎన్నికల్లో పోటీచేస్తారనే ప్రచారం ఎప్పట్నుంచో సాగుతోంది. తన సొంత రాష్ట్రం తమిళనాడు నుంచి బరిలో దిగేందుకు ఆమె ఆసక్తి చూపుతున్నారనే వార్తలు వచ్చాయి. చెన్నై సెంట్రల్ లేదా తూత్తుకుడి నుంచి ఆమె పోటీ చేయనున్నట్లు ప్రచారం జరిగింది. గత పార్లమెంట్ ఎన్నికల్లో ఆమె తూత్తుకూడి నుంచి పోటీచేసి డీఎంకే అభ్యర్థి కనిమొళి చేతిలో ఓటమి చవిచూశారు. 2006 నుంచి తమిళిసై ప్రత్యక్ష ఎన్నికల్లో పోటీ చేస్తున్నా ఇంత వరకూ ఒక్కసారి కూడా విజయాన్ని అందుకోలేకపోయారు.వృత్తిరీత్యా గైనకాలజిస్ట్ అయిన తమిళిసై బీజేపీ సిద్ధాంతాలకు ఆకర్షితులై 1999లో ఆ పార్టీలో చేరారు. తమిళనాడులో బీజేపీ బలోపేతం కావటంలో ఆమె పాత్ర కీలకమైంది. బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా, అధ్యక్షురాలిగా, జాతీయ కార్యదర్శిగా పలు పదవులను నిర్వహించారు. 2006 ఎన్నికల్లో రామనాథపురం నియోజవర్గం నుంచి తొలిసారి ఆమె అసెంబ్లీకి పోటీ చేయగా ఓటమి ఎదురైంది. 2009 లోక్‌సభ ఎన్నికల్లో నార్త్ చెన్నై నియోజకవర్గం నుంచి బరిలో నిలిచి మరోసారి ఓడిపోయారు. 2011 తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో వేళచ్చేరి నుంచి పోటీచేసి నాలుగో స్థానానికి పరిమితమయ్యారు. 2019 లోక్‌సభ ఎన్నికల్లో అన్నాడీఎంకే కూటమి నేతృత్వంలో తూత్తుకుడి నుంచి పోటీ చేయగా మరోసారి కూడా ఓటమి ఎదురయ్యింది. అనంతరం 2019లోనే తెలంగాణ గవర్నర్‌గా నియమితులయ్యారు. పుదుచ్చేరి ఇన్‌ఛార్జి లెఫ్టినెంట్ గవర్నర్‌గానూ కేంద్రం అదనపు బాధ్యతలను అప్పగించింది. తెలంగాణ గవర్నర్‌గా నియామకం అయిన తొలినాళ్లలో కేసీఆర్ ప్రభుత్వంతో సఖ్యతతోనే ఉన్న తమిళిసై ఆ తర్వాత తన నిర్ణయాలతో ప్రభుత్వానికి దూరమైంది. కేసీఆర్ ప్రభుత్వం ప్రోటోకాల్ పాటించటం లేదని బహిరంగంగానే విమర్శించింది. ప్రభుత్వం పంపిన వివిధ బిల్లులను తిప్పి పంపటంతో పాటు గవర్నర్ కోటా ఎమ్మెల్సీల నియామకానికి అభ్యంతరం చెప్పారు. అలా గవర్నర్‌కు ప్రభుత్వానికి మధ్య గ్యాప్ ఏర్పడింది. తెలంగాణలో బీఆర్ఎస్ ప్రభుత్వం దిగిపోయి.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగా రేవంత్ ప్రభుత్వంతో ఆమె సఖ్యతగానే మెలిగారు.అయితే గత కొంత కాలంగా ఆమె ప్రత్యక్ష రాజకీయాల్లో తిరిగి యాక్టివ్ అయ్యేందుకు ప్రయత్నాలు చేశారు. ఈ మేరకు పలుమార్లు ఢిల్లీకి వెళ్లి అదిష్ఠానంతో మట్లాడారు కూడా. ఈ నేపథ్యంలోనే పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేసేందుకు గాను గవర్నర్ పదవికి రాజీనామా చేసినట్లు తెలిసింది. చెన్నై సెంట్రల్ లేదా తుత్తూకూడి నుంచి ఆమెను అభ్యర్థిగా బరిలోకి దింపాలని బీజేపీ యోచిస్తున్నట్లు తెలిసింది

## హెూంశాఖ కార్యదర్శుల తెలగింపు

### - సార్వత్రిక ఎన్నికల వేళ ఈసీ సంచలన నిర్ణయం

న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) సార్వత్రిక ఎన్నికల షెడ్యూల్‌ను కేంద్ర ఎన్నికల సంఘం ఇటీవల విడుదల చేసింది. ఈ క్రమంలోనే దేశంలో అన్ని రాష్ట్రాల్లో ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చింది. ఈ నేపథ్యంలో కేంద్ర ఎన్నికల సంఘం కీలక నిర్ణయం తీసుకుంది. ఆయా రాష్ట్రాల హెూం శాఖ కార్యదర్శులను తొలగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ క్రమంలోనే బెంగాల్ పోలీస్ బాస్‌ను పక్కన పెడుతూ సంచలన ఉత్తర్వులు వెలువరించింది. లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో కేంద్ర ఎన్నికల సంఘం కీలక నిర్ణయం తీసుకుంది. ఆయా రాష్ట్రాల హెూం శాఖ కార్యదర్శులను తొలగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. గుజరాత్, ఉత్తరప్రదేశ్, బీహార్, జార?ండ్, ఉత్తరాఖండ్, హిమాచల్‌ప్రదేశ్ హెూం శాఖ కార్యదర్శులను ఎన్నికల సంఘం తొలగిస్తూ కీలక ఆదేశాలు జారీ చేసింది. అలాగే మిజోరం, హిమాచల్‌ప్రదేశ్ ప్రభుత్వాల్లోని సీనియర్ అధికారులపై కూడా వేటు పడింది. మరోవైపు.. పశ్చిమ బెంగాల్ డీజీపీ రాజీవ్ కుమార్‌ను కూడా విధుల నుంచి ఎన్నికల సంఘం తొలగిస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చాక ఈసీ తొలిసారి చర్యలు తీసుకుంది. బృహన్ ముంబై కార్పొరేషన్ అధికారులపైనా కూడా ఈసీ వేటు వేసింది. బీఎంసీ కమిషనర్, అదనపు, డిప్యూటీ కమిషనర్లను ఈసీ తొలగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

## చంద్రబాబు నాయుడు గురించి మాట్లాడే అర్హత ఎమ్మెల్సీ ఇస్సాకు భాషకు లేదు

### - నంద్యాల టిడిపి పట్టణ అధ్యక్షులు మునియార్ ఖలీల్



నారా చంద్రబాబునాయుడు గురించి మాట్లాడే అర్హత నంద్యాల ఎమ్మెల్సీ ఇస్సాకు భాషకు లేదని నంద్యాల టిడిపి పట్టణ అధ్యక్షులు మునియార్ ఖలీల్ తెలియజేశారు ఈ సందర్భంగా స్థానిక టిడిపి పార్టీ కార్యాలయంలో నందు ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఖలీల్ మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు, ఆంధ్రప్రదేశ్ ని చాలా అభివృద్ధి చేశారని అలాగే ముస్లింలకు ప్రత్యేక స్థానం ఇచ్చిన ఘనత చంద్రబాబు నాయుడుదే అన్నారు . ఎంతోమంది ముస్లింలకు రాజకీయంగా , ఆర్థికంగా ఆదుకున్నటువంటి పెద్ద మనసున్న వ్యక్తి చంద్రబాబు నాయుడు ని వారిని విమర్శించే అర్హత ఎమ్మెల్సీ ఇస్సాకు భాషకు లేదని తెలియజేశారు ... ఎమ్మెల్సీ ఇస్సాకు భాష 2014 కు ముందు కాంగ్రెస్ లో ఉన్నారని 2014 తర్వాత తెలుగుదేశంలో పార్టీలో చేరినప్పుడు చంద్రబాబు నాయుడు గురించి మీకు తెలియదా అని ప్రశ్నించారు. తర్వాత 2017 లో వైఎస్ఆర్సిపిలో చేరారని ఇలా మీరు ఇష్టం వచ్చినట్లు పార్టీలు మారుతున్నారన్నారు . ఎమ్మెల్సీ ఇస్సాకు భాష అధికారం కోసం ఎన్ని పార్టీలైనా మారుతారన్నారు ఇంకొకసారి తెలుగుదేశం పార్టీని గానీ చంద్రబాబు నాయుడు గారి గురించి గానీ లోకేష్ బాబు గురించి గానీ మాట్లాడితే భారీ మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు . ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు

## దేవి లక్ష్మి నర్సయ్యకు ఆత్మీయ సత్కారం



**కమాన్ పూర్** ఇటీవల హైదరాబాదులోని హెచ్ ఎస్ సి యూనివర్సిటీ నుంచి గౌరవ డాక్టరేట్ పురస్కారం అందుకున్న సామాజికవేత్త, మాజీ పోలీస్ కానిస్టేబుల్ దేవి లక్ష్మి నరసయ్య కు ఆత్మీయ సత్కారం చేశారు. ఈ మేరకు పాలకుర్తి మండలం ఎలకలపల్లి గ్రామ మాజీ ఉప సర్పంచ్ చిలుమల నాగరాజు, స్వప్న ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సన్మానించారు.వారు మాట్లాడుతూ.. తెలంగాణ కోసం తాను ఎంతో కష్టపడి కలలు కని సాధించుకున్న పోలీసు ఉద్యోగాన్ని సైతం తృణప్రాయంగా వదులుకున్న దేవి లక్ష్మి నరసయ్య ను ఎన్ని సత్కారాలు చేసిన తక్కువేనని పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమంలో పోలీసు ఉద్యోగాన్ని సైతం త్యాగం చేసిన గొప్ప త్యాగధనుడు దేవి లక్ష్మి నరసయ్యకు అవార్డు రావడం సంతోషంగా ఉందని మళ్లీ ఈ కాంగ్రెస్ ప్రభుత్వంలో ఉద్యోగం రావాలని ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వంలో ఉద్యోగం పోగొట్టుకున్న దేవీ లక్ష్మి నరసయ్యను ఈ కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదుకోవాలని తన కుటుంబాన్ని పోషణకు ఉద్యోగం మళ్ళీ ఇవ్వాలని లేదా ఏదైనా ఉపాధి చూపించి తెలంగాణ కోసం త్యాగం చేసిన దేవీ లక్ష్మి గౌరవించాలని ఉద్యమకారుడుగా గుర్తించి గౌరవించాలని అన్నారు.. పాపం దేవి లక్ష్మి నరసయ్య పేదవారికి సేవ చేస్తున్నాడని తన సంపాదించే సంపాదనలో కూడా ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్నాడని తన భార్యా పిల్లలు కూడా తెలంగాణ వచ్చిన సంతోషంలో ఉండాలంటే ఈ కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తించి ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో పద్మశాలి సంఘం అధ్యక్షులు బండారి రాజమల్లు, సిరిపురం రమేష్, నరసయ్య, డైరీ ఋషి, మంచి కట్ల చంద్రయ్య, పంచకర్ల లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## జనసేనలో విభేదాలు

**విశాఖపట్నం** విశాఖ దక్షిణ నియోజకవర్గ సీటు విషయంలోనూ జనసేన పార్టీలో విభేధాలు బయట పడుతున్నాయి.మాజీ ఎమ్మెల్సీ వంశీకృష్ణ శ్రీనివాస్ కి విశాఖ దక్షిణ సీటు ఖరారు అవ్వడంతో ఆశావహుల్లో అసంతృప్తి మొదలైంది.కానీ, గతంలో 50 వేల ఓట్లు తేడాతో ఓడిపోయిన వంశీకి సీటు ఎలా ఇస్తారో చెప్పాలని పార్టీ నేతలను నిలదీస్తున్నారు. విశాఖ చరిత్రలో వంశీ అంత ఘోరంగా ఓడిపోయిన నేత మరొకరు లేరని కార్పొరేటర్ సాదిక్ విమర్శించారు.వంశీకి సీటు ఇస్తే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని అఖండ మెజార్టీతో విజయం సాధిస్తుందని జోస్యం చెప్పారు.

## ఉత్తరాంధ్రకు ప్రత్యేక ప్యాకేజీ అందించాలి

**విశాఖపట్నం** ఉత్తరాంధ్రకు ప్రత్యేక ప్యాకేజీని అందించాలని యుపిఎస్సి మాజీ చైర్మన్ ప్రొఫెసర్ కె ఎస్ చలం డిమాండ్ చేశారు.వెనుకబడిన ప్రాంతాల ప్రత్యేక ప్యాకేజీ పునరుద్ధరించాలని కోరారు. ప్రభుత్వం జిల్లాలను పునర్వ్యవస్థీకరించి 6 జిల్లాలుగా ఉత్తరాంధ్ర రూపొందని,దళిత, ఆదివాసి సామాజిక వర్గానికి చెందిన వాళ్ల జీవితాల్లో ఎలాంటి మార్పు లేదని అన్నారు.దీంతో ఉపాది కోసం వలసలు వెళ్లిపోవాల్సి వస్తోందని మండిపడ్డారు.ప్రభుత్వం వెనుకబడిన జిల్లాల అభివృద్ధిపై దృష్టి సారించాలని కోరారు.

## జవహర్ నగర్ మేయర్‌గా శాంతి

**మేడ్చల్** జవహర్ నగర్ మున్సిపల్ కార్యాలయంలో నూతన మేయర్ ఎన్నిక కార్యక్రమం జరిగింది. ఇటీవల అవిశ్వాస తీర్మానం లో కాంగ్రెస్ మద్దతుదారుల విజయం సాధించడం, జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ కైవసం చేసుకున్న విషయం తెలిసిందే.సభ్యులు శాంతి కోటెష్ గౌడ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.దాంతో ఆమె జవహర్ నగర్ కార్పొరేషన్ నూతన మేయర్ గా ప్రమాణ స్వీకారం చేసారు.

## ఏ ఎల్‌పిని సందర్శించిన ఉన్నత అధికారులు.

కమాన్ పూర్

అడిషనల్ సెక్రటరీ మినిస్టర్ ఆఫ్ కోల్ విస్మిత తేజ్, సింగరేణి సంస్థ ఛైర్మెన్ ఉ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్. బలరామ్ రామగిరి మండలం సెంటినరీ కాలనీ పరిధిలోని ఏ.ఎల్.పి గనిని సందర్శించారు.వారు ముందుగా అడ్రియాల లాంగ్ వాల్ త్రీ సీమ్ పంచ్ ఎంట్రీ, గనిలో ఉత్పత్తి లక్ష్యాలను అధిగమించడానికి చేపడుతున్న యంత్రాల వినియోగం, భద్రత మొదలగు అంశాలపై సమీక్షించారు. అనంతరం గని లోపలికి వెళ్లి లాంగ్ వాల్ పనులను, యంత్రాల వినియోగ పనితీరును సందర్శించి, పరిశీలించారు. అనంతరం వారిని ఘనంగా సన్మానించారు. వారితోపాటు డైరెక్టర్( ఆపరేషన్స్ ఉ పర్సనల్) ఎన్.వి.. శ్రీనివాస్, ఏ.పీ.ఏ .జి.ఎం కే. వెంకటేశ్వర్లు, ప్రాజెక్ట్ అధికారి కే. నాగేశ్వరరావు, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ సిహెచ్ వెంకటరమణ, సూపరిండెంట్ ఆఫ్ మైన్స్ కె. జనార్ధన్ లతోపాటు ఇతర అధికారులు ఉన్నారు.


# కీడాకోలాలో ఎస్పీ పాట రీ క్రియేట్


## వివాదం సర్దుకుందన్న తరుణ్ భాస్కర్




తమ అనుమతి లేకుండా గాన గంధర్వుడు ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం పాటను రీక్రియేట్ చేయడంపై ఆయన తనయుడు ఎస్పీ చరణ్.. 'కీడా కోలా' దర్శకుడు తరుణ్ భాస్కర్, మూవీ టీమ్‌పై న్యాయపరమైన చర్యలకు దిగినట్లు వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే. ఓ సినిమా కార్యక్రమంలో పాల్గొన్న తరుణ్ భాస్కర్ ఈ వివాదానికి వివరణ ఇచ్చారు.. 'కీడాకోలా'లో ఏఐ టెక్నాలజీ ద్వారా ఎస్పీ బాలు వాయిస్ వాడటంపై ఆయన కుమారుడు చరణ్ మీకు లీగల్ నోటీసులు పంపించారని వార్తలు వచ్చాయి. నిజమేనా?' అని విలేకరి ప్రశ్నించాడు. ఇద్దరి వైపు నుంచి కమ్యూనికేషన్ గ్యాప్ ఏర్పడింది. మనకున్న గొప్ప కళాకారులను గౌరవిస్తూ ప్రేక్షకులను అలరించే విధంగా ఏదైనా వినూత్నంగా చేయాలని ప్రతి ఒక్కరూ తాపత్రయ పడుతుంటారు. అమర్యాద పరచాలనే ఉద్దేశం ఎవరికీ ఉండదు. అగ్ర నటీనటులతో వాణిజ్య చిత్రాలు చేయాలని నేనెప్పుడూ అనుకోలేదు. అలాంటి మనస్తత్వం లేదు. ఏదైనా కొత్తగా చేయాలనుకున్నాం. కృత్రిమ మేధకూ కొన్ని పరిమితులున్నాయి. ఇప్పుడున్న రోజుల్లో చాలా ఉద్యోగాలు రిస్క్‌లో పడ్డాయి. రేపు ఏం జరుగుతుందో తెలియదు. ఇలాంటి పరిస్థితుల్లో ఉన్న వాటిని గౌరవిస్తూ కొత్తగా ఏదైనా క్రియేట్ చేయాలి. ఈ క్రమంలోనే కమ్యూనికేషన్ గ్యాప్ తలెత్తి ఉండొచ్చు. కానీ.. ఇప్పుడంతా సర్దుకుంది. సమస్యను పరిష్కరించాం అని తరుణ్ భాస్కర్ బదులిచ్చారు. చైతన్యరావు, రాగ్ మయూర్, బ్రహ్మానందం, జీవన్ కుమార్ ప్రధాన పాత్రధారులుగా దర్శకుడు తరుణ్ భాస్కర్ 'కీడా కోలా' తెరకెక్కించారు. గతేడాది ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం అంతటా మంచి టాక్ సొంతం చేసుకుంది. క్రైమ్ కామెడీ నేపథ్యంలో తెరకెక్కిన చిత్రంలోని ఓ సన్నివేశంలో ఏ.ఐ. సాయంతో దివంగత ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం గాత్రాన్ని రీక్రియేట్ చేశారు. దీనిపై ఎస్పీ చరణ్ అసంతృప్తి వ్యక్తం చేశారు. కుటుంబసభ్యుల నుంచి అనుమతి తీసుకోకుండా ఇలా చేయడం నేరమని, తరుణ్ భాస్కర్, మూవీ టీమ్‌కు లీగల్ నోటీసులు పంపించినట్లు కొన్ని రోజుల క్రితం కథనాలు వెలువడ్డాయి.


# రామ్‌చరణ్ మూవీలో బిగ్‌బి





ఆర్ఆర్ఆర్ లాంటి గ్లోబల్ సక్సెస్ తరువాత వరుసగా అన్నీ క్రేజీ ప్రాజెక్టులను ఒకే చేస్తున్నాడు మెగా పవర్ స్టార్ రామ్ చరణ్. ప్రస్తుతం ఆయన తమిళ స్టార్ డైరెక్టర్ శంకర్‌తో గేమ్ ఛేంజర్ సినిమా చేస్తున్న విషయం తెలిసిందే. పొలిటికల్ బ్యాక్డ్రాప్ లో కమర్షియల్ ఎంటర్‌టైనర్ గా వస్తున్న ఈ సినిమా బాలీవుడ్ బ్యూటీ కియారా అద్వానీ హీరోయిన్ గా నటిస్తున్నారు. ఈ సినిమా దీపావళి కానుకగా ప్రేక్షకుల ముందుకు వచ్చే అవకాశం ఉంది. ఇక ఈ సినిమా తరువాత చరణ్ ఉప్పెన ఫేమ్ బుచ్చిబాబుతో ఓ సినిమా చేస్తున్నాడు. రూరల్ స్పోర్ట్స్ బ్యాక్డ్రాప్ లో వస్తున్న ఈ సినిమాలో శ్రీదేవి కూతురు జాన్వీ కపూర్ హీరోయిన్ గా నటిస్తున్నారు. భారీ బడ్జెట్ తో పాన్ ఇండియా లెవల్లో రానున్న ఈ సినిమాపై కూడా ప్రేక్షకుల్లో హైప్ నెక్ట్స్ లెవల్లో ఉంది. అందుకు తగ్గట్టుగానే స్టార్ కాస్ట్ ను తీసుకుంటున్నారు మేకర్స్. ఇప్పటికే ఈ సినిమాలో కన్నడ స్టార్ శివరాజ్ కుమార్ నటిస్తున్న విషయం తెలిసిందే. ఈ విషయం ఆయనే స్వయంగా ఓ ఇంటర్వ్యూలో ప్రకటించారు. తాజాగా ఈ సినిమాలో మరో పాన్ ఇండియా స్టార్ కూడా యాడ్ కాబోతున్నాడట. ఆ స్టార్ మరెవరో కాదు బిగ్ బి అమితాబ్ బచ్చన్. అవును.. ఈ సినిమాలో మరో కీ రోల్ కోసం బాలీవుడ్ స్టార్ అమితాబ్ బచ్చన్ ను తీసుకోనున్నారట. ఇప్పటికే ఈ పాత్రకు సంబంధించి ఆయనతో చర్చలు కూడా ముగిశాయని, పాత్ర నచ్చడంతో అమితాబ్ కూడా వెంటనే ఒకే చెప్పేశాడని తెలుస్తోంది. ప్రస్తుతం ఈ న్యూస్ ఇండస్ట్రీ వర్గాల్లో హాట్ టాపిక్ గా మారింది. అమితాబ్ రాకతో ఖీఅ16 అంచనాలు మరింత పెరుగుతున్నాయి. ఆస్కార్ విజేత ఏఆర్ రహమాన్ సంగీతం అందించనున్న ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ మార్చ్ 22 నుండి మొదలుకానుంది అని సమాచారం. మరి భారీ స్టార్ కాస్ట్ తో వస్తున్న ఈ సినిమా ఎలాంటి విజయాన్ని అందుకోనుందో చూడాలి.

# మరోమారు విక్రమ్ దర్శకత్వంలో నితిన్



యూత్ స్టార్ నితిన్‌కు ప్రస్తుతం బ్యాడ్ టైం నడుస్తోంది. ఈ మధ్య ఆయన చేసిన సినిమాలేవీ ప్రేక్షకులను పెద్దగా ఆకట్టుకోలేదు. అప్పుడెప్పుడో భీష్మ సినిమాతో కెరీర్ లో బ్లాక్ బస్టర్ అనుకున్న నితిన్ ఇప్పటివరకు సరైన హిట్ కొట్టలేకపోయాడు. మధ్యలో వచ్చిన మ్యాస్ట్రో కాస్త పరవాలేదనిపించినా.. ఆతరువాత వచ్చిన మాచర్ల నియిజకవర్గం, ఎక్స్?ట్రా ఆర్డినరీ సినిమాలు డిజాస్టర్ గా నిలిచాయి. దాంతో తన తరువాతి సినిమాల విషయంలో కాస్త ఆచితూచి అడుగులు వేస్తున్నాడు నితిన్. ఈ నేపథ్యంలోనే తన నెక్స్ట్ సినిమా కోసం క్రేజీ కాంబోను సెట్ చేసుకున్నాడు నితిన్. ఈమధ్యే హనుమాన్ సినిమాతో బ్లాక్ బస్టర్ హిట్ అనుకున్న నిర్మాత నిరంజన్ రెడ్డి బ్యానర్ లో నెక్స్ట్ సినిమా చేయనున్నాడు. ఈ ప్రాజెక్టు కోసం తన ప్రియమైన దర్శకుడు విక్రమ్ కె కుమార్ ను సెలెక్ట్ చేసుకున్నాడట. గతంలో కూడా నితిన్ వరుస ఫ్లాప్స్ లో ఉన్నప్పుడు ఇష్క్ సినిమాతో మెమరబుల్ హిట్ అందించాడు దర్శకుడు విక్రమ్. ఇప్పుడు మరోసారి తన కెరీర్ ను సెట్ చేసే భాధ్యతను విక్రమ్ చేతిలో పెట్టాడు నితిన్. ఇక విక్రమ్ కె కుమార్ అంటే వినూత్న సినిమాలకు కేరాఫ్. అలా వచ్చినవే మనం, 24, రీసెంట్ గా దూత వంటి సినిమాలు. ఇపుడు మరోసారి నితిన్ సినిమా కోసం కూడా సరికొత్త కథను సిద్ధం చేశాడట విక్రమ్. దీనికి సంబందించిన కథా చర్చలు కూడా ఇప్పటికే పూర్తయ్యాయని, ఇప్పటివరకు కనిపించని సరికొత్త పాత్రలో నితిన్ కనిపించన్నాడని టాక్. ఈ సినిమాను నిర్మాత నిరంజన్ రెడ్డి కూడా చాలా ప్రత్యేకంగా తీసుకున్నారట. కాబట్టి.. హిట్ కాంబోలో వస్తున్న ఈ సినిమాతో నితిన్ తన కెరీర్ ను సెట్ చేసుకుంటాడా అనేది చూడాలి.

# అల్లు అర్జున్ పుట్టిన రోజు

## పుష్ప-2 అప్‌డేట్ వచ్చే ఛాన్స్



ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ హీరోగా వస్తున్న లేటెస్ట్ మూవీ పుష్ప2. క్రియేటీవ్ డైరెక్టర్ సుకుమార్ తెరకెక్కిస్తున్నారు. ఈ సినిమాపై దేశవ్యాప్తంగా భారీ అంచనాలు ఉన్నాయి. పుష్ప పార్ట్ 1 బిగ్గెస్ట్ హిట్ గా నిలిచిన కారణంగా.. పార్ట్ 2పై రోజురోజుకి హైప్ నెక్స్ట్ లెవల్ కు చేరుకుంటోంది.అందుకు తగ్గట్టుగానే మేకర్స్ కూడా ఎక్కడ రాజీపడకుండా ఈ సినిమాను తెరకెక్కిస్తున్నారు. ప్రస్తుతం షెరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ సినిమా గురించి వినిపిస్తున్న చిన్న న్యూస్ అయినా క్షణాల్లో వైరల్ అవుతోంది. తాజాగా అలాంటి న్యూస్ ఒకటి అల్లు అర్జున్ ఫ్యాన్స్ ను ఖుషీ చేస్తోంది. చాలా కాలంగా పుష్ప 2 అప్డేట్స్ కోసం అల్లు అర్జున్ ఫ్యాన్స్ వెయిట్ చేస్తున్నారు. కానీ, ఎలాంటి అప్డేట్స్ రాకపోవడంతో చాలా డిజప్పాయింట్ అవుతున్నారు. అయితే తాజా సమాచారం ప్రకారం అల్లు అర్జున్ ఫ్యాన్స్ కోసం ఓ స్పెషల్ ట్రీట్ అరేంజ్ చేశారట పుష్ప2 మేకర్స్. అవును.. ఏప్రిల్ 8 అల్లు అర్జున్ పుట్టిన రోజు సందర్భంగా ఓ సాలిడ్ అప్డేట్ ఇవ్వాలని ప్లాన్ చేశారట. అయితే అది ఎలాంటి అప్డేట్ అనేది మాత్రం ఇంకా తెలియాల్సి ఉంది. సినిమా రిలీజ్ కు మరో నాలుగు నెలల టైం ఉంది కాబట్టి.. ఒక చిన్న టీజర్ లాంటిది రిలీజ్ చేసి సినిమాపై హైపు క్రియేట్ చేయాలని ఎ÷-లాన్ చేస్తున్నారని టాక్. త్వరలోనే అధికారిక ప్రకటన వచ్చే అవకాశం ఉంది. ఇక పుష్ప పార్ట్ 2 విషయానికి వస్తే.. ఈ సినిమాలో నేషనల్ క్రష్ రష్మిక మందన్నా హీరోయిన్ గా నటిస్తున్నారు. పాన్ ఇండియా లెవల్లో తెరకెక్కుతున్న ఈ సినిమాను మైత్రి మూవీ మేకర్స్ నిర్మిస్తుండగా.. రాక్ స్టార్ దేవి శ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్నాడు. మరి భారీ అంచనాల మధ్య ఆగస్టు 15న విడుదల కానున్న ఈ సినిమా ఎలాంటి వండర్స్ క్రియేట్ చేయనుందో చూడాలి.

# వివాహబంధంలోకి మీతా రఘునాథ్



చిత్రపరిశ్రమలో ఈ ఏడాది పెళ్లి బాజాలు కాస్త ఎక్కువగానే వినిపిస్తున్నాయి. రకుల్ ప్రీత్ సింగ్, నటాషా దోషి, కృతికర్భందా వంటి కథానాయికలు ఇటీవల వైవాహిక బంధంలోకి అడుగుపెట్టగా.. తాజాగా ఆ జాబితాలోకి మరో యువ నటి చేరింది. 'గుడ్‌నైట్' తో విజయాన్ని అందుకున్న కోలీవుడ్ భామ మీతా రఘునాథ్. రొమాంటిక్ కామెడీగా రూపొందించిన ఈ చిత్రంలో ఆమె నటనకు సినీ ప్రియులు మనసు పారేసుకున్నారు. ఆమె వివాహబంధంలోకి అడుగుపెట్టారు. జీవిత భాగస్వామితో కలిసి దిగిన ఫొటోలను తాజాగా ఇన్‌స్టాలో షేర్ చేశారు.

'నా హృదయం' అని రాసుకొచ్చారు. దీనిపై నెటిజన్లు స్పందిస్తూ.. కొత్త జంటకు శు భాకాంక్షలు చెబుతున్నారు. తన భర్త పేరేంటి? వివాహం ఎప్పుడు జరిగింది? అనే విషయాలను మాత్రం వెల్లడించలేదు. మీతా సొంతూరు ఊటీలో కుటుంబసభ్యులు, సన్నిహితుల సమక్షంలో వివాహం జరిగినట్లు సమాచారం. మరోవైపు, 'గుడ్‌నైట్' చిత్రానికి గాను ఉత్తమ నటిగా ఆమె జె.ఎఫ్.డబ్ల్యూ మూవీ అవార్డును సొంతం చేసుకున్నారు.

# యువ గాయని హారికా నారాయణ్ వివాహం

## - ప్రియుడు పృథ్వీనాథ్‌తో ఏడడుగుల బంధం



యువ గాయని హారికా నారాయణ్ వివాహం ఘనంగా జరిగింది. తన ప్రియుడు పృథ్వీనాథ్‌తో ఆమె ఏడడుగులు వేశారు. ఆదివారం సాయంత్రం జరిగిన ఈ పెళ్లి వేడుకలో సంగీత దర్శకులు కీరవాణి, మణిశర్మ, కోటితో పాటు తెలుగు చిత్ర పరిశ్రమకు చెందిన పలువురు తారలు సందడి చేశారు. నూతన వధూవరులను ఆశీర్వదించారు. దీనికి సంబంధించిన పలు ఫొటోలు ప్రస్తుతం నెట్టింట వైరల్‌గా మారాయి. నూతన వధూవరులకు నెటిజన్లు శుభాకాంక్షలు చెబుతున్నారు. ప్రముఖ సంగీత విద్వాంసుడు మంగళంపల్లి బాలమురళీకృష్ణ బంధువే హారికా నారాయణ్. మెకానికల్ ఇంజినీరింగ్ పూర్తి చేసి జర్మనీ వెళ్లాలని కలలు కన్న ఆమె అనుకోనివిధంగా సింగర్ అయ్యారు. తన గానంతో యువతను ఉర్రుతలూగించారు. 'ఆచార్య'లోని 'లాహే లాహే', 'సర్కారు వారి పాట' టైటిల్ ట్రాక్ ఆమెకు ఎంతో గుర్తింపు తెచ్చిపెట్టాయి. నిశ్చితార్థం అనంతరం పృథ్వీనాథ్‌ను పరిచయం చేస్తూ ఇటీవల ఆమె ఇన్‌స్టాలో పోస్ట్ పెట్టారు. 'అందమైన స్నేహం.. ప్రేమ.. ఏడేళ్ల ప్రయాణమిది. నీతో బంధాన్ని ముందుకు తీసుకువెళ్లేందుకు సిద్ధంగా ఉన్నా' అని ఆమె రాసుకొచ్చారు.

# ఆరోగ్యంపై కల్తీ కాటు

## కారం,పసుపు, నూనెలు మసాలాలు కల్తీనే

- పెరుగుతున్న శరీర రుగ్మతలు
- పసుపు కారం ధనియాల, జిలకర మసాలా పొడులు కలర్లు విషాలే
- ఆ పసుపు, కారం,ధనియాల పొడి కూరలో వేసుకుంటే క్యాన్సర్లు గ్యారంటీ
- రోజురోజుకు పెరుగుతున్న కల్తీ ఆహార పదార్థాలు
- చర్యలు తీసుకోకుండా చోద్యం చూస్తున్న అధికారులు
- ప్రజా ఆరోగ్యం పై దృష్టి సారించని తెలంగాణ ప్రభుత్వం
- అంతా కల్తీ రాజ్యం.. స్వచ్ఛత దొరకడమే గగనం



"తెలంగాణ రాష్ట్రంలో రసాయనాలతో నకిలీ ఆహార పదార్థాల తయారీ కేంద్రాలు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నాయి. నగర నడిబొడ్డున విక్రయాలు ఇక్కడి నుంచే రాష్ట్ర వ్యాప్తంగా సరఫరా గాలిలో ప్రజా ఆరోగ్య భద్రత, పాలకులకు ఈ విషయంపై చిన్న చీమంత కూడా పట్టింపు లేక పాయె. విషతుల్యమవుతున్న నిత్యావసర వస్తువులు, ఆహార పదార్థాలు ఆకర్షణీయత కోసం విచ్చలవిడిగా రసాయనాల వాడకం రంగు రంగుల కవర్లలో ప్యాకింగ్‌హోటళ్లు, కిరాణా దుకాణాల్లో విక్రయాలు, బేగం బజార్ కేంద్ర బిందువుగా మారిన వైనం, అసలు పట్టించుకోని ఫుడ్ సేఫ్టీ అధికారులు, అనారోగ్య పాలవుతున్న ప్రజలు"

**(ఆర్ కె- ప్రశ్న న్యూస్ బ్యూరో)**

తెలంగాణ వ్యాప్తంగా కల్తీ ఆహార వస్తువులు రాజ్యమేలుతున్నాయి. కల్తీ ఆహార పదార్థాలతో ప్రాణాంతక వ్యాధులు తప్పవంటున్న ఆరోగ్యాన్నిపుణుల మాటలను ప్రభుత్వం, ఫుడ్ సేఫ్టీ అధికారులు పెడచెవిన పెడుతున్నారు. ఎక్కడ చూడు కల్తీ ఆహార పదార్థాలే దర్శనమిస్తున్నాయి. వాటిపై తూతూ మంత్రంగా దాడులు చేసి చేతులు దులుపుకోవడం యధావిధిగా మారడంతో కల్తీ రాయుళ్లు అదే వ్యాపారం తిరిగి చేయడం పరిపాటిగా మారింది.మార్కెట్‌లో కల్తీ రక్కసి కరాళనృత్యం చేస్తోంది. నిత్యం వినియోగదారులు ఉపయోగించే ఆహార పదార్థాలన్నీ దర్జాగా కల్తీ అవుతున్నాయి.ఒకనాడు వందేళ్లు బతికినా బీపీ, షుగర్ లేదు. ఎందుకంటే వాడేది ఇంటి కారం. ఎటువంటి కల్తీ ఉండేది కాదు. ఎంత కారం తిన్నా ఏం చేసేది కాదు. నేడు అంతా రెడీమేడ్ బయటకారమే తింటున్నాం. పసుపుదీ అదే పరిస్థితి నాడు ఇంటిలోనే పసుపు కొమ్ములను తీసుకువచ్చి తయారు చేసుకునేవారు అప్పుడు ఆరోగ్యం పై శ్రద్ధ ఇప్పుడు డబ్బు పై శ్రద్ధ, నేడు రెడీమేడ్ పాలు, అందుకే ఆరోగ్యం కూడా రెడీమేడ్‌గా మారిపోయింది. కొత్త కొత్త రోగాలు వస్తున్నాయి. కల్తీకాటుకు జనం ఆయు ప్రమాణం రోజు రోజుకి చాలా పడిపోయింది. కల్తీకి కాదేదీ అనర్హం అన్నట్టుగా కారం, పసుపు, నూనెలు, నెయ్యి, పప్పుదినుసులు, మసాలాలు ఒకటేమిటి మనం తినే సర్వం అన్నీ కల్తీనే. టీ పొడిలో చింతగింజలపొడి విత్ కెమికల్ పొడి, మిరియాల్లో బొప్పాయి గింజలు,గసగసాల్లో రవ్వ, మైదాలో చింతపిండి, నూనెల్లో పశువుల కొవ్వులు,పామోలిన్‌లో బోన్ (జంతు ఎముకల) నూనె,




మటన్(ప్యాకెజ్డ్)లో లేగదూడ మాంసం, పాలలో యూరియా, తేనెలో పటిక బెల్లం, నెయ్యిలో బంగాళదుంప పేస్ట్, డాల్డా, పసుపురంగు, జంతు ఎముకల నూనె, కారంలో చెక్కపొట్టు ఇలా మార్కెట్‌లో ఎక్కువ డిమాండ్ ఏ వస్తువులకు, పదార్థాలకు ఉందో వాటిని యథేచ్ఛగా కల్తీ చేస్తున్నారు కేటుగాళు వాళ్ల ఆగడాలను అరికట్టవలసిన అధికారులు లంచాలు తీసుకొని డ్యూటీ చేయడం మరిచిపోతున్నారు. రంగు రంగుల ప్యాకెట్లలో ఆకట్టుకునే పసుపు కారాల ప్యాకెట్లలో ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. విషతుల్యమైన రసాయనాలతో తయారు చేసిన ఆయా కారం,పసుపు, ధనియాలు, జిలకర పొడులు నకిలీ పొడర్ల పై ప్రజల ఆరోగ్యం పై తీవ్ర దుష్ప్రభావం చూపుతున్నాయని వైద్యులు హెచ్చరిస్తున్నా ఎవరూ పట్టించుకోవడం లేదు. ఇప్పటికైన తెలంగాణ ప్రభుత్వం స్పందించి కల్తీ ఆహారం పదార్థాల తయారీపై ఫుడ్ సేఫ్టీ అధికారులు, పోలీసులతో ప్రత్యేక దాడులు చేపించి ప్రజా ఆరోగ్యాన్ని కాపాడాలని ప్రజలు కోరుతున్నారు.

# రష్యా అధ్యక్షుడుగా పుతిన్

- మరోమారు ఘన విజయం
- మరో ఆరేళ్లపాటు అధ్యక్షభవనంలో పుతిన్
- అత్యధిక కాలం అధ్యక్షుడిగా కొనసాగిన చరిత్ర



**మాస్కో (ప్రశ్న న్యూస్):** రష్యా అధ్యక్షుడిగా పుతిన్ మరోమారు పగ్గాలు చేపట్టనున్నారు. ఆయన ఎన్నిక లాంఛనం కానుంది. రష్యా అధ్యక్షుడిగా వ్లాదిమిర్ పుతిన్ మరోసారి ఘన విజయం సాధించారు. మూడు రోజులుగా జరుగుతున్న రష్యా అధ్యక్ష ఎన్నికల పోలింగ్ ఆదివారం ముగిసింది. ప్రాథమిక ఫలితాల ప్రకారం పుతిన్‌కు రికార్డు స్థాయిలో 87.8 శాతం ఓట్లు లభించినట్లు తెలుస్తున్నది. 24 ప్రాంతాల్లో ఓట్ల లెక్కింపును చేపట్టిన మీదట ఈ విషయం తేలింది. దీంతో ఆయన ఐదోసారి దేశాధ్యక్ష పదవిని చేపట్టనున్నారు. మార్చి 15న ప్రారంభమైన ఎన్నికల పోలింగ్ మూడు రోజుల పాటు జరిగి 17న ముగిశాయి. 1999 నుంచి దేశ అధ్యక్షుడిగా కొనసాగుతున్న పుతిన్.. తాజా విజయంతో మరో ఆరేండ్లపాటు అదే పదవిలో ఉండనున్నారు. దీంతో రష్యాలో ఎక్కువ కాలం అధ్యక్షుడిగా పనిచేసిన వ్యక్తిగా జోసెఫ్ స్టాలిన్‌ను అధిగమించనున్నారు. కాగా, ఈ ఎన్నికల్లో పుతిన్‌తో కలిపి నలుగురు అధ్యక్ష పదవికి పోటీపడ్డారు. అయితే ప్రధాన ప్రత్యర్థి అయిన నావల్నీ ఎన్నికలకు ముందే చనిపోవడంతో ఆయనకు అసలు పోటీయే లేకుండా పోయింది.మూడు రోజులుగా జరుగుతున్న రష్యా అధ్యక్ష ఎన్నికల పోలింగ్ ఆదివారం ముగిసింది. ప్రాథమిక సమాచారం ప్రకారం అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌కు దాదాపు 88శాతం ఓట్లు లభించినట్లు తెలుస్తోంది. 24 ప్రాంతాల్లో ఓట్ల లెక్కింపును చేపట్టిన మీదట ఈ విషయం తేలింది. అసమ్మతి గళాన్ని ఉక్కుపాదంతో అణచివేస్తూ 24 ఏళ్ల పాలనను మరో ఆరేళ్లు కొనసాగింపజేసుకోవాలని పుతిన్ ప్రయత్నిస్తున్న విషయం తెలిసిందే. చివరిరోజు ఓటర్లు పోలింగ్ కేంద్రాలకు పోటెత్తారు. ఉక్రెయిన్ యుద్ధాన్ని, పుతిన్ విధానాలను వ్యతిరేకిస్తున్నవారు పోలింగ్ కేంద్రాలకు వచ్చి సంఘీభావం ప్రకటించాలని దివంగత విపక్ష నేత నావల్నీ మద్దతుదారులు పిలుపునిచ్చిన నేపథ్యంలో ఈ పరిణామం చోటుచేసుకుంది. పలు పోలింగ్ కేంద్రాల్లో దౌర్జన్యకాండ చోటుచేసుకుంది. కొన్నిచోట్ల బ్యాలెట్ పెట్టెల్లోకి ఇంకు, ఆకుపచ్చ రంగు యాంటీసెప్టిక్ ద్రావణాలను పోసేశారు. 16 నగరాల్లో 65 మంది నేతలు అరెస్టయ్యారు. బలమైన ప్రత్యర్థులు గానీ, బహిరంగంగా విమర్శించేవారు గానీ లేని కఠినమైన వాతావరణంలో ఎన్నికలు కొనసాగాయి. చివరిరోజు ఓటర్ల వెల్లువకు సంబంధించిన చిత్రాలు, వీడియోలను నావల్నీ మద్దతుదారులు సామాజిక మాధ్యమాల్లో పంచుకున్నారు. బెర్లిన్, పారిస్, మిలన్ తదితర నగరాల్లో ఉన్న రష్యా దౌత్య కార్యాలయాల్లో పెద్దఎత్తున ఓటర్ల సందడి కనిపించింది. మరోవైపు- ఉక్రెయిన్ నుంచి రష్యాపైకి డ్రోన్లు వెల్లువెత్తాయి.ఒకే పార్టీ లేదా వ్యక్తి దశాబ్దాల పాటు అధికారంలో కొనసాగడం ప్రజాస్వామ్య దేశాల్లో అరుదు. కానీ, పలు దేశాల పాలనా పగ్గాలు ఎక్కువకాలం కొందరి చేతుల్లోనే ఉండిపోతున్నాయి. తాజాగా జరిగిన రష్యా అధ్యక్ష ఎన్నికల్లో 87 శాతం ఓట్లతో పుతిన్ భారీ విజయం సాధించడం కూడా ఈ కోవలోకే వస్తుంది. తాజా ఫలితంతో మరో ఆరేళ్ల పాలనను ఆయన చేతుల్లోనే ఉంచుకోనున్నారు. గత 24 ఏళ్లుగా అధికారంలో కొనసాగుతోన్న ఆయన.. ఈ పదవీకాలం పూర్తయితే రష్యాను సుదీర్ఘకాలం పాలించిన నేతగా రికార్డు సృష్టించనున్నారు. ఈనేపథ్యంలో ఓ గూఢచారి నుంచి సుదీర్ఘకాలంగా దేశాన్ని పాలిస్తూ ఎదురులేని నేతగా పుతిన్ ఎదిగారు. పుతిన్ రష్యా పాలనా పగ్గాలు చేపట్టినప్పటినుంచి పలు దేశాల్లో అనేకమంది పాలకులు మారారు. ఆస్ట్రేలియన్ పార్లమెంట్‌లో అక్కడ మూడుసార్లు పాలకపక్షం మారగా, ఎనిమిది మంది ప్రధానులను చూసింది. అమెరికాలో ఐదుగురు అధ్యక్షులు మారారు. ఈ రెండున్నర దశాబ్దాల్లో బ్రిటన్‌కు ఏడుగురు వేర్వేరు ప్రధానులు వచ్చారు. భారత్‌లోనూ ముగ్గురు ప్రధానులు మారగా, మన్మోహన్ సింగ్, నరేంద్ర మోదీ పదేళ్ల చొప్పున అధికారంలో ఉన్నారు. న్యాయశాస్త్రం పూర్తిచేసిన పుతిన్.. 1975లో రష్యా గూఢచార సంస్థ కేజీబీలో చేరారు. 1991లో రాజకీయ ప్రవేశం చేసిన ఆయన.. సెయింట్ పీటర్స్‌బర్గ్ డిప్యూటీ మేయర్‌గా బాధ్యతలు చేపట్టారు. 1998లో రష్యా సెక్యూరిటీ సర్వీస్‌కు అధిపతిగా అప్పటి అధ్యక్షుడు బోరిస్ యెల్సిన్ నియమించారు. 1999లో అప్పటి ప్రధాన మంత్రిని తొలగించిన యెల్సిన్.. 46 ఏళ్ల పుతిన్‌ను ఆ స్థానంలో భర్తీ చేశారు. ఆ తర్వాత కొన్ని నెలలకే ఆయన రాజీనామా చేయడంతో తాత్కాలికంగా అధ్యక్ష బాధ్యతలను పుతిన్ చేపట్టారు. అనంతరం 2000లో జరిగిన అధ్యక్ష ఎన్నికల్లో గెలవడంతోపాటు 2004లో రెండోసారి ఆ బాధ్యతల్లో కొనసాగారు. రాజ్యాంగం ప్రకారం.. వరుసగా మూడోసారి అధ్యక్షుడిగా కొనసాగే అవకాశం లేకపోవడంతో 2008లో ప్రధాని పదవి చేపట్టారు. ఈ సమయంలోనే అధ్యక్ష పదవీకాలాన్ని ఆరేళ్లకు పెంచుతూ రాజ్యాంగ సవరణ చేశారు. మళ్లీ 2012లో మరోసారి అధ్యక్ష పగ్గాలు చేపట్టిన పుతిన్.. 2018లో నాలుగోసారి ఎన్నికయ్యారు. తాజాగా 2024 ఎన్నికల్లో గెలుపుతో ఐదోసారి అధ్యక్ష బాధ్యతలు చేపట్టనున్న ఆయన.. మరో ఆరేళ్లు పాలించేందుకు సిద్ధమయ్యారు. ఇలా 1999లో తొలిసారి రష్యా పాలనా పగ్గాలు చేపట్టిన పుతిన్.. గత 24 ఏళ్లుగా ఆ దేశ ప్రధానిగా, అధ్యక్షుడిగా కొనసాగుతూనే ఉన్నారు. ఈ పూర్తి పదవీకాలం అధికారంలో కొనసాగితే.. 29ఏళ్లు సోవియట్‌ను పాలించిన జోసెఫ్ స్టాలిన్‌ను (1924 నుంచి 1953) అధిగమిస్తారు. దాంతో 200 ఏళ్లలో సుదీర్ఘకాలం రష్యాను పాలించిన నేతగా పుతిన్ రికార్డు సృష్టించనున్నారు.

# ఏసీబీ వలలో నిజాంపేట్ టౌన్‌ప్లానింగ్ ఏసీపీ ఎం. శ్రీనివాసరావు


## అక్రమ నిర్మాణాలలో ఏసీపీలే కీలకం





**కుత్బుల్లాపూర్(ప్రశ్న న్యూస్)** ఏసీబీ వలలో మరో అవినీతి తిమింగళం చిక్కింది. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలోని టౌన్‌ప్లానింగ్ విభాగంలో అసిస్టెంట్ సిటీ ప్లానర్‌గా విధులు నిర్వహిస్తున్న ఎం. శ్రీనివాసరావు సోమవారం రూ. 1,50,000 లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు పట్టుబడ్డాడు. డీఎస్పీ (సీఐయూ) మాజిద్ అలీఖాన్ తెలిపిన వివరాల ప్రకారం ప్రగతినగర్‌లోని ఓ కమర్షియల్ కాంప్లెక్స్ లో గొట్టిపాటి శ్రీనివాస్ నాయుడుకు చెందిన శారీస్ షాపుకు హోర్డింగ్ పెట్టుకునే విషయమై ఏసీపీ శ్రీనివాసరావు ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా రూ. 1,50,000 లంచం డిమాండ్ చేయగా విసిగిపోయిన శ్రీనివాస్ నాయుడు తమకు సమాచారం అందించినట్లు తెలిపారు. ఈ క్రమంలో బీఆర్ఎస్ పార్టీకి చెందిన రాములు అనే మధ్యవర్తి ద్వారా ప్రగతినగర్లోని ఓ టీపాయింట్ వద్ద ఏసీపీ శ్రీనివాసరావు రూ. 1,50,000 లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నామని ఏసీబీ డీఎస్పీ మాజిద్ అలీఖాన్ తెలిపారు. సుమారు ఐదు గంటల పాటు టౌన్‌ప్లానింగ్ విభాగంలో సోదాలు నిర్వహించి రికార్డులు పరిశీలించారు. కాగా ఏసీపీ శ్రీనివాసరావు విధుల్లో చేరినప్పటి నుండి బీఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులకు అనుకూలంగా వ్యవహరించేవాడని, అక్రమ నిర్మాణాలు, టీఎస్‌బీపాస్ పర్మిషన్లలో కార్పొరేషన్ ఆదాయానికి భారీగా గండి కొడుతూ లక్షల్లో అక్రమార్జనకు పాల్పడ్డాడని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఏసీబీ అధికారుల దాడులతో నిజాంపేట్ ఒక్కసారిగా ఉలిక్కిపడింది. హైదరాబాద్‌లోని శ్రీనివాసరావు ఇంటితో పాటు కరీంనగర్‌లో గత తన ఇంటిలో సోదాలు నిర్వహిస్తున్నామని డీఎస్పీ తెలిపారు. ఈ దాడుల్లో ఏసీబీ సీఐలు ఆకుల శ్రీనివాస్, పురేందర్ భట్, మల్లిఖార్జున్, సిబ్బంది ఉన్నారు.

# నల్లగొండలో కరోనా కలకలం



**నల్లగొండ:** జిల్లాలో మరోమారు కరోనా కలకలం రేపింది. ఇప్పటి వరకు 14 కరోనా పాజిటివ్ కేసులు నమోదయ్యాయి. గాంధీ ఆసుపత్రిలో వీరికి చికిత్స కొనసాగుతోంది. కాగా.. మరో ఏడుగురి రిపోర్టులు పెండింగ్‌లో ఉన్నాయి. నెగటివ్ వచ్చిన వారిని అధికారులు క్వారెంటైన్‌కు తరలిస్తున్నారు. జిల్లాలో 52 మందికి జియో ట్యాగింగ్ ఇచ్చారు. పాజిటివ్ వచ్చిన ఏరియాల్లో ఫెన్సింగ్‌లతో రాకపోకలను అధికారులు నిషేధించారు.

# శరవేగంగా చర్లపల్లి కొత్త రైల్వే స్టేషన్ టెర్మినల్ పనులు

**హైదరాబాద్,(ప్రశ్న న్యూస్):** చర్లపల్లి రైల్వేస్టేషన్ అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయి. నగరంలో నానాటికీ పెరుగుతున్న ట్రాఫిక్ అవసరాలను తీర్చేందుకు జంటనగరం పశ్చిమ ప్రాంతంలోని లింగంపల్లిని మరో టెర్మినల్ స్టేషన్‌గా అభివృద్ధి చేశారు. ఈ ఒరవడిని ముందుకు తీసుకెళ్లే దిశలో భాగంగా చర్లపల్లి రైల్వే స్టేషన్‌ను మరో టెర్మినల్ స్టేషన్‌గా అభివృద్ధి చేయనున్నారు. చర్లపల్లి హైదరాబాద్‌కు తూర్పు వైపున ఉంది.ఈ ప్రాంతం శరవేగంగా అభివృద్ధి చెందుతోంది మరియు ఔటర్ రింగ్ రోడ్డుతో అనుసంధానించబడిన దగ్గర సౌకర్యవంతంగా ఉండటమే కాకుండా జంట నగర ప్రాంతంలోని ఇతర రైలు టెర్మినళ్ల రద్దీని తగ్గించడానికి మరియు ముఖ్యంగా తూర్పున ఉన్న ప్రయాణీకులను తీర్చడానికి స్టేషన్ టెర్మినల్ స్టేషన్‌గా అభివృద్ధి చేయబడుతుంది. నగరం యొక్క భాగం. రూ.430 కోట్ల అంచనా వ్యయంతో చర్లపల్లి రైల్వే టెర్మినల్స్‌ను వివిధ మౌలిక సదుపాయాలతో పాటు ప్రయాణికులకు అనేక సౌకర్యాలతో నిర్మిస్తున్నారు.ఈ నూతనంగా నిర్మించిన స్టేషన్ భవనం భారీ ట్రాఫిక్‌కు అనుగుణంగా అత్యంత ఆధునికమైన మరియు అందమైన ప్రధాన ద్వారంతో నిర్మించబడుతోంది. స్టేషన్ భవనంలో గ్రౌండ్ ఫ్లోర్‌లో ఆరు టిక్కెట్ బుకింగ్ కౌంటర్లు, మహిళల వెయిటింగ్ హాల్, పురుషుల వెయిటింగ్ హాల్, అప్పర్ క్లాస్ వెయిటింగ్ హాల్, ఎగ్జిక్యూటివ్ లాంజ్ మరియు కెఫెటేరియా, మొదటి అంతస్తులో రెస్టారెంట్, లేడీస్ అండ్ మెన్ రెస్ట్ రూమ్‌లు ఉన్నాయి. స్టేషన్ భవనంలో విశాలమైన కాన్కోర్స్ ప్రాంతాలు మరియు స్టేషన్ ప్రవేశద్వారం కోసం అత్యాధునిక లైటింగ్ వ్యవస్థ ఉంటుంది.అదనంగా 4 అదనపు ఎలివేటెడ్ ప్లాట్‌ఫారమ్‌లు ఉంటాయి. ఇప్పటికే ఉన్న 5 ప్లాట్‌ఫారమ్‌లు కూడా వాటి పూర్తి పొడవుకు పునర్నిర్మించబడతాయి మరియు రైళ్లను నిర్వహించడానికి సిద్ధంగా ఉంటాయి. రెండు కొత్త ఫుట్ ఓవర్ బ్రిడ్జిలు %--% ఒకటి 12 మీటర్ల వెడల్పు మరియు మరొకటి 6 మీటర్ల వెడల్పు %--% ప్లాట్‌ఫారమ్‌ల మధ్య కదలికను సులభతరం చేయడానికి.. ఇంకా, మొత్తం 9 ప్లాట్‌ఫారమ్‌లలో ఎస్కలేటర్లు మరియు లిఫ్టులు ఉంటాయి, అంటే మొత్తం 7 లిఫ్టులు మరియు 6 ఎస్కలేటర్లు ప్రయాణీకుల కదలికను సులభతరం చేయడానికి ఏర్పాటు చేయబడ్డాయి. ఈ స్టేషన్ నుండి రైళ్లను నడపడానికి ఇది కోచ్ హ్యాండ్లింగ్ సౌకర్యాలను కూడా కలిగి ఉంది.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588